


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 11-06-2026 | సంపుటి - 29 | సంచిక -15 | రూ : 4 | పేజీలు: 8


### రాష్ట్ర జనాభా

## 4.20 కోట్లపైనే..

- మ మొదటి దశ జనగణనలో నమోదైన వివరాల అంచనా
- 2010-11 లెక్కల ప్రకారం 3.50 కోట్లు

హైదరాబాద్: రాష్ట్ర జనాభా 4.20 కోట్లు దాటిందని అంచనా. కేంద్ర జనాభా లెక్కల విభాగం రాష్ట్రంలో గత నెల 11 నుంచి ఈ నెల 9 వరకూ మొదటి దశ జనగణన పూర్తిచేసింది. ప్రతి కుటుంబ వివరాల నమోదు పూర్తయింది. ఇంకా ఎవరి ఇంటికైనా జనాభా లెక్కల సిబ్బంది రాకపోతే సమీపంలోని మున్సిపల్ లేదా పంచాయతీ కార్యాలయంలో గురువారంలోగా తెలియజేయవచ్చని అధికార వర్గాలు సూచించాయి. ఈ నెల 9 వరకూ తరువాయి 2లో





## భవిష్యత్‌కు దిక్సూచి..

- కాలుష్యరహితంగా ఫ్యూచర్‌సిటీ నిర్మాణం
- ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలను రప్పిస్తాం
- ఈ నగరాన్ని రద్దు చేస్తామనే వారికి ప్రతిపక్ష హోదా కూడా రాదు
- ఒక గంట వానకే ట్రాఫిక్ అతలాకుతలం
- అందుకే చెరువులను ఆక్రమించేవారి పనిపడుతున్నాం..
- ఎఫ్‌సీడీఏ భవన ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో




### విద్యుత్ వినియోగంలో

## తెలంగాణ టాప్

- కేం ఏప్రిల్‌లో 20.5 శాతం వృద్ధిరేటుతో దేశంలోనే అగ్రస్థానం
- 1.40 కోట్లు దాటిన గృహ విద్యుత్ కనెక్షన్లు
- గత ఏడాది 3.11 లక్షలు పెరుగుదల

హైదరాబాద్: విద్యుత్ వినియోగం వృద్ధిరేటులో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో 20.5 శాతం పెరుగుదలతో దేశంలో తెలంగాణ నంబర్‌వన్ ర్యాంకులో నిలిచింది. దీని తరువాత బిహార్ 20.1, కర్ణాటక 19, ఏపీ 11.9 శాతాలతో వరుసగా తరువాయి 2లో







### సరైన సమయంలో

## సరైన నాయకుడు మోదీ

- న్యూఢిల్లీలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు
- సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి మోదీ సరైన నాయకుడని వ్యాఖ్య
- అధికారం కోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసమే ఎన్డీయే ఏర్పడిందని స్పష్టం
- ప్రపంచ సవాళ్ల మధ్య కూడా దేశ ఆర్థిక వ్యవస్థకు మోదీ స్థిరత్వం తెచ్చారని ప్రశంస
- మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని ధీమా

2లో

## ఏఐతో పరిశోధన పత్రాలు ఇక చెల్లవ్..



- పీహెచ్‌డీ విద్యార్థులకు ఆచార్యుల హెచ్చరికలు
- ఉస్మానియా వర్సిటీలో ఏఐ చెకింగ్ సాఫ్ట్‌వేర్

హైదరాబాద్: చాట్‌జీపీటీ, జెమినై వంటి కృత్రిమ మేధ సాయంతో పరిశోధన పత్రాలు సమర్పిస్తున్న పీహెచ్‌డీ విద్యార్థులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు చెక్ పెడుతున్నారు. వీరు సమర్పించిన పీహెచ్‌డీ థీసిస్‌లను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో పరీక్షించి సొంతంగా పరిశోధన చేసింది కాదని గుర్తిస్తున్నారు. పీహెచ్‌డీ థీసిస్‌లను సమర్పిస్తున్నప్పుడు వాటిని ప్లాగియారిజం (నకలు గుర్తింపు ప్రక్రియ) ద్వారా పరీక్షించి థీసిస్‌ను తిరగరాసి తీసుకురావాలంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. రెండేళ్లలో 600 థీసిస్‌లను పరిశీలించిన అధికారులు వాటిల్లో మార్పులు, చేర్పులు చేయాలంటూ సూచిస్తున్నారు. తరువాయి 2లో

### గ్రేహౌండ్స్ దళాల

## కుదింపు

- 500 మందిని ఇతర విభాగాల్లో సర్దుబాటు చేస్తాం
- డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడి




ఆదిలాబాద్: దేశవ్యాప్తంగా మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిపోయిందని, ఒకరిద్దరు మాత్రమే మిగిలి ఉన్నారని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మావోయిస్టుల నియంత్రణ కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్ విభాగాన్ని కుదించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో

తరువాయి 2లో

## అట్టుడుకుతున్న మధ్యప్రాచ్యం

- దాడులు, ప్రతి దాడులతో తీవ్ర ఉద్రిక్తత ట్రంప్ ఆదేశాలతో హర్ముజ్ వద్ద ఇరాన్‌పై అమెరికా దాడులు 2లో
- ప్రతిగా గల్ఫ్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై విరుచుకుపడిన టెహ్రాన్



## మానవ రహిత అద్భుతం

- ఇద్దరు పైలట్లను కాపాడిన డ్రోన్ బోట్
- తొలిసారిగా ఉపయోగించిన అమెరికా
- తయారీలో భారతీయుడి పాత్ర

వాషింగ్టన్: ఇరాన్ దాడిలో హెలికాప్టర్ కూలి ప్రమాదంలో చిక్కుకుని అసహాయులుగా ఉన్న ఇద్దరు అమెరికా పైలట్లను కాపాడిన మానవ రహిత డ్రోన్ బోట్ (సీ బోట్) తరువాయి 2లో



# భవిష్యత్‌కు దిక్సూచి

హైదరాబాద్: ''ఈ నగరం భవిష్యత్‌కు దిక్సూచిగా విరాజిల్లుతుంది. హైదరాబాద్‌కు ఎంత పేరొచ్చిందో.. భారత్ ఫ్యూచర్ సిటీ కూడా అంతే స్థాయిలో కాలుష్యరహిత నగరంగా రాణించేలా తీర్చిదిద్దుతాం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ''జూన్ 10, 2026 తేదీని చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబోతున్నాం. విద్య, వైద్యం, ఏఐ, జీసీసీ, గ్రీన్ ఫార్మా, ఐటీ కంపెనీలతో పాటు.. ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెందిన ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి రప్పించడానికి ప్రణాళికలు రూపొందించాం. వచ్చే డిసెంబరులో మరో గ్లోబల్ సమిట్ నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించబోతున్నాం. స్కిల్స్ యూనివర్సిటీలో చదువుకున్న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం'' అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో నిర్మించనున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో బుధవారం 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)' భవనాన్ని ప్రారంభించిన అనంతరం బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.



ఈ కార్యక్రమంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక రైతులు, ప్రజల విజ్ఞప్తి మేరకు 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)' పరిధిలోకి కొన్ని గ్రామాలను చేర్చాలని అధికారులను ఆదేశిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఈ వేదికపై సంతకం చేశారు.

సభలో సీఎం మాట్లాడుతూ.. ''మీ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని కోరారు. కొన్ని గ్రామాలను ఈ రోజు కలిపాం. భవిష్యత్‌లో గ్రామాల వారీగా చర్చించి ఫ్యూచర్‌సిటీలో కలుపుతాం. ప్రపంచంలో ఇదొక గొప్ప నగరంగా రాణిస్తుందనడంలో అనుమానం లేదు. కానీ ఒకాయన ఫామ్‌హౌస్‌లో ఉండి.. అభివృద్ధిని అడ్డుకోవడానికి ఇద్దరిని పంపించారు. వారు కళ్లలో నిప్పులు పోసుకుని.. కడుపులో విషం నింపుకొని.. అమెరికాకు వెళ్లి ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటున్నారు. రద్దు చేయాలా? విస్తరించాలా? మీరే చెప్పండి. వాళ్లని తెలంగాణ ప్రజలు తిరస్కరించారు. వాళ్లకు భవిష్యత్తు లేదు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే.. వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు. అడ్డుపడిన వాళ్లను ఈ ప్రాంత ప్రజలే.. అడ్డంగా తొక్కుకుంటూ వెళ్తారు. ప్రజలే ఈ నగరాన్ని నిర్మించుకుంటారు..'' అని అన్నారు.

**బంగారం కంటే విలువైన భూములు**

''భవిష్యత్తుకు ఈనాడే పునాది వేసి.. ప్రపంచానికి అద్భుతమైన నగరాన్ని అందించబోతున్నాం. హైదరాబాద్‌కు గొప్ప చరిత్ర ఉంది. కులీకుతుబ్‌షాలు, నిజాం నవాబులు ఏళ్ల కిందటే ఈ నగరాన్ని అద్భుతంగా విస్తరించడం వల్ల.. ప్రపంచ పటంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఆనాడు వాళ్లు జంట నగరాలను నిర్మించకపోతే.. చరిత్రలో మనకు ఆ గుర్తింపు దక్కేదా? ఆ తర్వాత ఏర్పడిన సైబరాబాద్ ఒక సాంకేతిక విప్లవం. రాష్ట్రానికి 60 శాతం ఆదాయం ఇక్కడి నుంచే వస్తోంది. తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చింది. భూమి ధర ఎకరా రూ.200 కోట్లకు పైగా పలుకుతోంది. బంగారం కంటే రంగారెడ్డి జిల్లా భూములకే విలువ ఎక్కువని నిరూపించింది. అప్పట్లో కూడా హైటెక్ సిటీ అంటే నవ్విన వాళ్లున్నారు. ఔటర్ రింగ్ రోడ్డును అడ్డుకున్నవాళ్లు.. జీనోమ్‌వ్యాలీ వద్దన్నవాళ్లూ ఉన్నారు. ఈ నగర అభివృద్ధిని అడ్డుకోవాలని.. ఆనాడూ అనేక కుట్రలు, కుతంత్రాలు చేశారు. మూసీలో మురికి కంటే.. కడుపులో ఎక్కువ విషాన్ని పెట్టుకున్న నాయకులు అప్పుడూ ఉన్నారు. ఆనాటి పాలకులు హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, జీనోమ్ వ్యాలీ వంటివి తీసుకురాకపోతే.. ఈనాడు మన 10 లక్షల మంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వచ్చేవా?

# విద్యుత్ వినియోగంలో తెలంగాణ టాప్

హైదరాబాద్: విద్యుత్ వినియోగం వృద్ధిరేటులో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో 20.5 శాతం పెరుగుదలతో దేశంలో తెలంగాణ నంబర్‌వన్ ర్యాంకులో నిలిచింది. దీని తరువాత బిహార్ 20.1, కర్ణాటక 19, ఏపీ 11.9 శాతాలతో వరుసగా 2, 3, 4 ర్యాంకుల్లో ఉన్నాయి. జాతీయ వృద్ధిరేటు 3.7 శాతంతో పోలిస్తే ఈ రాష్ట్రాల్లో పెరుగుదల చాలా ఎక్కువని కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) తాజా నివేదికలో వెల్లడించింది. 2025 ఏప్రిల్‌లో తెలంగాణలో 7,430 మిలియన్ యూనిట్ల (ఎంయూ) కరెంటు వినియోగమవగా.. 2026 ఏప్రిల్‌లో 20.5 శాతం పెరిగి 8,953 ఎంయూకు చేరింది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, నిర్మాణ రంగం, ఆర్థికాభివృద్ధి కారణంగా విద్యుత్ డిమాండు రికార్డుస్థాయిలో పెరుగుతోందని అంచనా. గత ఆర్థిక సంవత్సరం (202526) మొత్తం మీద 87,266 ఎంయూ కరెంటు వినియోగంతో దేశంలో తెలంగాణ 8వ ర్యాంకులో నిలిచింది. మహారాష్ట్ర 2.02 లక్షల ఎంయూ, యూపీ 1.63 లక్షలు, తమిళనాడు 1.32 లక్షలు, రాజస్థాన్ 1.10 లక్షల ఎంయూతో అగ్రస్థానాల్లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ 81,187 ఎంయూ వినియోగంతో తొమ్మిదో స్థానంలో ఉంది. తెలంగాణలో గృహ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య కూడా రికార్డుస్థాయిలో పెరుగుతోంది. 2025 ఏప్రిల్ ఒకటి నాటికి రాష్ట్రంలో 1.37 కోట్ల ఇళ్లకు కనెక్షన్లుండగా.. ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి అవి 3.11 లక్షలు పెరిగి.. 1.40 కోట్లు దాటిపోయాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒకే ఏడాది కనెక్షన్లలో ఇంతటి పెరుగుదల నమోదు కావడం ఇదే ప్రథమం. ఇళ్ల తరువాత అత్యధికంగా వ్యవసాయ బోర్లకు 30.36 లక్షలకు పైగా కనెక్షన్లు ఉన్నాయి. గత ఏడాది వ్యవధిలోనే కొత్తగా 1.08 లక్షల బోర్లకు డిస్కంలు కనెక్షన్లు ఇచ్చాయి. ఇంకా లక్ష మంది రైతులు కనెక్షన్లు కోరుతున్నారు. దేశంలో ఉత్తర్‌ప్రదేశ్ తరువాత అత్యధికంగా తెలంగాణలోనే వ్యవసాయ బోర్లకు కరెంటు కనెక్షన్లున్నాయి. రాష్ట్రంలో వినియోగించే కరెంటులో దాదాపు 40 శాతం వ్యవసాయానికే పంపిణీ చేస్తున్నట్లు డిస్కంల నివేదికలు చెబుతున్నాయి.

# అట్టుడుకుతున్న మధ్యప్రాచ్యం

దాడులు, ప్రతి దాడులతో మధ్య ప్రాచ్యం అట్టుడికిపోతోంది. కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటూ అమెరికా, ఇరాన్ పరస్పర దాడులకు దిగుతున్నాయి. హార్మూజ్ జలసంధి పరిసరాలలోని ఇరాన్ లక్ష్యాలపై అమెరికా జరిపిన దాడులకు ప్రతిగా జోర్డాన్, కువైట్, బహ్రెయిన్ లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డులు బుధవారం క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించారు. ఏప్రిల్‌లో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఘర్షణలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి. హార్మూజ్ సమీపంలో అమెరికా అపాచీ హెలికాప్టర్‌ను ఇరాన్ మంగళవారం కూల్చివేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులు జరపాలని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సేనలను ఆదేశించారు. దీంతో అమెరికా సేనలు హార్మూజ్ పరిసరాలలోని ఇరాన్ లక్ష్యాలపై దాడులు జరిపాయి.

**ఏం జరిగింది?**

అమెరికా స్పందన చాలా బలంగా, శక్తివంతంగా ఉంటుందని దాడులకు ముందు ట్రంప్ ఏబీసీ న్యూస్‌కు తెలిపారు. ట్రంప్ ఆదేశాల మేరకు ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు, గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్లు, నిఘా రాడార్ ప్రదేశాలపై తాజాగా దాడులు చేశామని అమెరికా సైన్యం వివరించింది. ఈ దాడులు నాలుగు గంటల పాటు కొనసాగాయి. దాదాపు 20 ఇరాన్ లక్ష్యాలపై దాడులు జరిగాయని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. హార్మూజ్ పరిసరాలలోని మూడు వ్యూహాత్మక ప్రదేశాలలో పేలుడు శబ్దాలు వినిపించాయి. రెండు నీటి రిజర్వాయర్లపై కూడా అమెరికా దాడి చేసిందని, దీంతో ఆ ప్రాంతంలో ఇరవై వేల మందికి నీటి సరఫరా నిలిచిపోయిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ తెలిపింది. ఈ రిజర్వాయర్ల నుంచి కౌహెస్‌టాక్ పట్టణానికి, దాని పరిసరాలలోని పది గ్రామాలకు తాగు నీరు సరఫరా అవుతోంది. అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ అధికారులు అత్యవసర చర్యలు చేపట్టి ప్రత్యామ్నాయ మార్గాలలో నీటి సరఫరా చేస్తున్నారు. కాగా ఖెష్మ్ దీవి పైన, హార్మూజ్‌లోని ఓడరేవు నగరమైన సిరిక్ పైన అమెరికా దాడులు చేసిందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తెలియజేసింది. అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా బహ్రైన్, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించామని చెప్పింది. ఎఫ్35 ఫైటర్ జెట్ హ్యాంగర్లు సహా దూర శ్రేణి క్షిపణులతో జోర్డాన్‌లో అమెరికాకు చెందిన అల్‌అజ్రఖ్ స్థావరంలోని నాలుగు ప్రదేశాలు, కమాండ్ కంట్రోల్ కేంద్రంపై రివల్యూషనరీ గార్డులు దాడులు చేశారు. అమెరికా మరోసారి దాడులకు దిగితే తమ స్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని, నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు.

*** గగనతల రక్షణ వ్యవస్థలకు పని చెప్పిన గల్ఫ్ దేశాలు**

ఇరాన్ వైపు నుంచి అల్‌అజ్రఖ్ స్థావరం వైపు వచ్చిన ఐదు క్షిపణులను అడ్డుకున్నామని జోర్డాన్ సైన్యం చెప్పింది. ఈ క్రమంలో తమ భూభాగంలో శకలాలు పడ్డాయని, అయితే ఎవరూ గాయపడలేదని, నష్టం కూడా జరగలేదని తెలిపింది. ఇరాన్ దాడులను తమ గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకుంటున్నాయని కువైట్ సైన్యం తెలియజేసింది. అధికారులు సూచించే భద్రతా చర్యలను పాటించాలని ప్రజలను కోరింది. అటు బహ్రైన్‌లోని అమెరికా లక్ష్యాలపై కూడా ఇరాన్ దాడులు జరిపింది. కాగా ప్రాంతీయ దేశాలపై ఇరాన్ జరుపుతున్న దాడులను ఈజిప్ట్, యూఏఈ, ఖతార్ ఖండించాయి.

*** క్షేమంగా ఉండాలంటే గల్ఫ్‌ను వీడండి : అమెరికాకు అరాగ్చీ హెచ్చరిక**

మధ్యప్రాచ్యంలో దాడులు, ప్రతి దాడుల నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి అమెరికాకు హెచ్చరికలు జారీ చేశారు. క్షేమంగా ఉండాలని అనుకుంటే పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని విడిచి వెళ్లాలని సూచించారు. దాడులను ఎదుర్కొనేందుకు ఇరాన్ సేనలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో 'బయటివారు చొరబడితే' కనీవినీ ఎరుగని తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా అన్నారు. 'యుద్ధ భూమిలో పరాజయం పాలైనప్పటికీ మా సంకల్పాన్ని పరీక్షించాలని అమెరికా అనుకుంటోంది. శక్తివంతమైన మా సాయుధ సేనలు ఎలాంటి దాడులకైనా జవాబిస్తాయి. వదిలిపెట్టవు. క్షేమంగా, సురక్షితంగా, భద్రంగా ఉండాలని అనుకుంటే మా ప్రాంతాన్ని వదిలేయండి. బయటి నుంచి వచ్చే చొరబాటుదారులు తీవ్ర పరిణామాలను ఎదుర్కొన్న ఉదంతాలు పర్షియన్ గల్ఫ్ చరిత్రలోని అనేక ఛాప్టర్లలో ఉన్నాయి' అని ఆయన సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో హెచ్చరించారు.

# రాష్ట్ర జనాభా 4.20 కోట్లపైనే..

హైదరాబాద్: రాష్ట్ర జనాభా 4.20 కోట్లు దాటిందని అంచనా. కేంద్ర జనాభా లెక్కల విభాగం రాష్ట్రంలో గత నెల 11 నుంచి ఈ నెల 9 వరకూ మొదటి దశ జనగణన పూర్తిచేసింది. ప్రతి కుటుంబ వివరాల నమోదు పూర్తయింది. ఇంకా ఎవరి ఇంటికైనా జనాభా లెక్కల సిబ్బంది రాకపోతే సమీపంలోని మున్సిపల్ లేదా పంచాయతీ కార్యాలయంలో గురువారంలోగా తెలియజేయవచ్చని అధికార వర్గాలు సూచించాయి. ఈ నెల 9 వరకూ ఆన్‌లైన్‌లో నమోదైన వివరాలతో ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్ర జనాభా 4.20 కోట్లు దాటిందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. 201011లో తెలంగాణ ప్రాంత జిల్లాల వారీగా లెక్కల ప్రకారం చూస్తే జనాభా 3.50 కోట్లు ఉన్నట్లు తేలింది. అప్పటితో పోలిస్తే 1.25 శాతం వార్షిక వృద్ధిరేటుతో గత 16 ఏళ్లలో అదనంగా మరో 70 లక్షల జనాభా పెరిగినట్లు తాజా అంచనా. బాహ్య వలయ రహదారి (ఓఆర్‌ఆర్) వరకూ ఉన్న మొత్తం పాత గ్రేటర్ హైదరాబాద్ నగర జనాభా కోటిన్నర దాటవచ్చని భావిస్తున్నారు. 2011లో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల జనాభా 92 లక్షలుంది.

201011 లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల కుటుంబాలున్నాయి. తాజా గణన ప్రకారం కోటీ 20 లక్షలకు చేరినట్లు అంచనా.

**రెండో దశ తర్వాతే..**

జనాభా లెక్కల సేకరణ మొత్తం రెండు దశల్లో జరుగుతుంది. మొదటి దశ కింద రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి కట్టడం, ఇల్లు, అందులో ఉన్న మౌలిక సదుపాయాలు, కుటుంబ పెద్ద పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య వివరాలను గత నెలరోజుల్లో 80 వేల మంది ఉద్యోగులు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. రెండో దశ జనగణన వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగుతుంది. అప్పుడు ప్రతి ఒక్కరి వ్యక్తిగత వివరాలను సేకరిస్తారు. ఆ తర్వాత రెండు దశల వివరాలన్నీ క్రోడీకరించి కేంద్రం ప్రకటిస్తుంది. 2027 ఆఖరుకు లేదా 2028 ఆరంభానికల్లా అధికారికంగా జనాభా వివరాలను వెల్లడించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# మానవ రహిత అద్భుతం



వాషింగ్టన్: ఇరాన్ దాడిలో హెలికాప్టర్ కూలి ప్రమాదంలో చిక్కుకుని అసహాయులుగా ఉన్న ఇద్దరు అమెరికా పైలట్లను కాపాడిన మానవ రహిత డ్రోన్ బోట్ (సీ బోట్) చరిత్ర సృష్టించింది. అమెరికా తొలిసారిగా చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో అమెరికా ఊపిరి పీల్చుకుంది. ఈ డ్రోన్ బోట్‌ను భారతీయ అమెరికన్ వైభవ్ ఆల్టేకర్ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న టెక్సాస్‌కు చెందిన సంస్థ తయారు చేయడం విశేషం.

**అసలేం జరిగింది..**

అమెరికాకు చెందిన ఏహెచ్64 అపాచీ హెలికాప్టర్ సోమవారం హర్మూజ్ జల సంధి సమీపంలో ప్యాట్రోలింగ్ చేస్తుండగా ఇరాన్ దాడి చేసింది. దీంతో అది ఒమన్ తీరం దగ్గర్లో కూలిపోయింది. పైలట్లు దాని నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. వెంటనే బహ్రెయిన్ కేంద్రంగా పని చేస్తున్న అమెరికా నౌకాదళ టాస్క్‌ఫోర్స్ 59 రంగంలోకి దిగింది. టెక్సాస్‌లోని రక్షణ రంగ సంస్థ సరోనిక్ టెక్నాలజీస్ తయారు చేసిన కోర్స్‌ఎయిర్ అటానమస్ డ్రోన్ బోట్‌ను రంగంలోకి దించింది. వారిద్దరినీ నీటిలో నుంచి బయటకు తీసుకొచ్చి మరో ప్రదేశానికి తరలించింది.

**మనోడి భాగస్వామ్యం**

సరోనిక్ టెక్నాలజీస్‌ను టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో 2022లో నలుగురు కలిసి స్థాపించారు. వ్యవస్థాపకుల్లో ఆల్టేకర్ ఒకరు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి వైభవ్ ఆల్టేకర్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదివారు. సరోనిక్ టెక్నాలజీస్‌లో చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అటానమస్ వ్యవస్థలు, సముద్ర సాంకేతిక రంగంలో ఆల్టేకర్ నిపుణుడు.

**కోర్స్‌ఎయిర్ విశేషాలివీ..**

సంప్రదాయ సైనిక మోహరింపులకు మద్దతుగా స్వతంత్ర, మానవ రహిత వ్యవస్థలను వినియోగించడంలో పెంటగాన్ ఆలోచనలకు కోర్స్‌ఎయిర్ డ్రోన్ బోట్ నిదర్శనంగా నిలుస్తోంది. సరోనిక్ కోర్స్‌ఎయిర్ 24 అడుగుల పొడవుంటుంది. డీజిల్‌తో నడుస్తుంది.

# సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ

న్యూఢిల్లీ: బుధవారం జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి లభించిన సరైన నాయకుడు నరేంద్ర మోదీ" అని చంద్రబాబు అభివర్ణించారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయనకు కృతజ్ఞతా తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఎల్లప్పుడూ 'నేషన్ ఫస్ట్' అనే నినాదంతో పనిచేస్తారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, ఆర్థిక మందగమనం వంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, మోదీ తన సమర్థవంతమైన పాలనతో దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని చేకూర్చారని గుర్తుచేశారు. ఆయన నాయకత్వ పటిమ వల్లే భారత్‌లో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని తెలిపారు. మోదీ ఎన్నడూ అలసిపోరని, నిత్యం ఉత్సాహంగా ఉంటూ అందరిలోనూ స్ఫూర్తిని నింపుతారని ప్రశంసించారు. సాధారణంగా రాజకీయ కూటములు ఎన్నికల కోసమే ఏర్పడతాయని, కానీ ఎన్డీయే మాత్రం దేశం కోసం ఆవిర్భవించిన కూటమి అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం అధికారం కోసం కాకుండా దేశ ప్రయోజనాల పరమావధిగా ఎన్డీయే ప్రయాణం సాగుతోందని, వివిధ రాష్ట్రాల్లో ఈ కూటమి సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి 'వికసిత్ భారత్' నిర్మాణం సాధ్యమవుతుందన్న ధీమా వ్యక్తం చేశారు. ప్రతి భారతీయుడి మనోభావాలను అర్థం చేసుకున్న గొప్ప నేత మోదీ అని, ఆయన నేతృత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు.

# ఏఐతో పరిశోధన పత్రాలు ఇక చెల్లవ్..

హైదరాబాద్: చాట్‌జీపీటీ, జెమినై వంటి కృత్రిమ మేధ సాయంతో పరిశోధన పత్రాలు సమర్పిస్తున్న పీహెచ్‌డీ విద్యార్థులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు చెక్ పెడుతున్నారు. వీరు సమర్పించిన పీహెచ్‌డీ థీసిస్‌లను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో పరీక్షించి సొంతంగా పరిశోధన చేసింది కాదని గుర్తిస్తున్నారు. పీహెచ్‌డీ థీసిస్‌లను సమర్పిస్తున్నప్పుడు వాటిని ప్లాగియారిజం (నకలు గుర్తింపు ప్రక్రియ) ద్వారా పరీక్షించి థీసిస్‌ను తిరగరాసి తీసుకురావాలంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. రెండేళ్లలో 600 థీసిస్‌లను పరిశీలించిన అధికారులు వాటిల్లో మార్పులు, చేర్పులు చేయాలంటూ సూచిస్తున్నారు.

**ఉస్మానియాలో అత్యాధునిక సాఫ్ట్‌వేర్...**

విద్యార్థులు సమర్పిస్తున్న థీసిస్‌లలో అసలైన పరిశోధనను గుర్తించేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను గతేడాది జులై నుంచి వినియోగిస్తున్నారు. ఎంత శాతం కాపీ కొట్టారో అత్యాధునిక టర్నిటిన్ సాఫ్ట్‌వేర్ సాయంతో నిర్ధారిస్తున్నారు. చాట్‌జీపీటీ ద్వారా పరిశోధన చేశారా? జెమినై ద్వారా అంశాలను తెలుసుకున్నారా? అన్న అంశాలను కేవలం పది నిమిషాల్లో అది గుర్తిస్తుంది.

# గ్రేహౌండ్స్ దళాల కుదింపు

ఆదిలాబాద్: దేశవ్యాప్తంగా మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిపోయిందని, ఒకరిద్దరు మాత్రమే మిగిలి ఉన్నారని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మావోయిస్టుల నియంత్రణ కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్ విభాగాన్ని కుదించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ''గ్రేహౌండ్స్ విభాగంలో 1,700 పోస్టులు మంజూరైతే ప్రస్తుతం 1,200 మంది పనిచేస్తున్నారు. వారిలో 500 మందిని రోడ్స్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ బ్యూరో, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆహార కల్తీ విభాగాల్లో సర్దుబాటు చేసి.. ఆయా వ్యవస్థలను బలోపేతం చేస్తాం. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం జరగకుండా పహారాను మరింత పటిష్ఠం చేస్తాం.

**జిల్లాల్లోనూ 'ఈగల్' నిఘా**

డ్రగ్స్ నియంత్రణ కోసం ఏర్పాటైన ఈగల్ సంస్థ హైదరాబాద్‌లో బాగా పనిచేస్తుంది. అదే తరహాలో జిల్లాల్లోనూ నిఘాను విస్తృతం చేస్తాం. భూపాలపల్లి, ఏటూరునాగారం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును అరికడతాం. పోలీసులంటే భయపడేలా చట్టాలను అమలుచేస్తాం'' అని డీజీపీ తెలిపారు. అంతకుముందు గుడిహత్నూర్ మండలం తోషంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటుచేసిన అరైవ్‌అలైవ్ గ్రామసభలో లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులకు ఇళ్ల పట్టాలు, వాహనదారులకు శిరస్త్రాణాలు, కంటి వైద్య శిబిరం కింద కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఆదిలాబాద్ కలెక్టర్ చౌక్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నళ్లను, పోలీసు క్వార్టర్స్‌లో నిర్మించిన పిల్లల పార్కును ప్రారంభించారు.

# నెహ్రూ రికార్డును అధిగమించిన ప్రధాని నరేంద్ర మోడీ

* **భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: భారత ప్రధాని నరేంద్ర మోడీ సుదీర్ఘ కాలం ప్రధానిగా పనిచేసిన నెహ్రూ రికార్డును అధిగమించారని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం ముస్తాబాద్ మండల పరిధిలోని మంగళగడ్డ హనుమాన్ దేవాలయంలో మోడీ పేరిట ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ నెలకొల్పిన 4398 రోజుల ప్రధాని రికార్డును దాదాపు 60 ఏళ్ల తర్వాత నరేంద్ర మోడీ బద్దలు కొట్టడం దేశ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెడుతూ ఆర్థిక సంస్కరణలు తీసుకువస్తున్న నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. పేదల శ్రేయస్సు కోసం మరిన్ని విప్లవాత్మక నిర్ణయాలు తీసుకునేలా మోడీకి భగవంతుడు ఆయుష్షు, ఆరోగ్యం ప్రసాదించాలని కోరారు. ఈ దేశ వికాస వేడుకల్లో జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, జిల్లెల్ల మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కసోడి రమేష్, వరి వెంకటేష్, తన్నీరు ప్రభాకర్, మొర్రాయిపల్లె సర్పంచ్, మొంగని శ్రీనివాస్, మీసా స్వామి, చిట్టినేని శ్రీనివాస్, పప్పుల శ్రీకాంత్, యాదగిరి, కటకం మహేష్, ఆకాష్ లాంటి పార్టీ ముఖ్య నేతలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలతో అధిక దిగుబడులు: కే.సహజ



ప్రజాస్ఫూర్తి, జూన్ 10 , జన్నారం: ఉద్యానవన పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు రావడమే కాకుండా అధిక ఆదాయం వస్తుందని ఉద్యాన శాఖ జిల్లా అధికారిని కే సహజ పేర్కొన్నారు. బుధవారం రోజున జన్నారం మండలంలోని తిమ్మాపూర్, ధర్మారం, కిష్టాపూర్ గ్రామాల్లోని ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించారు.ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారిణి సహజ నాణ్యమైన దిగుబడి కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై,పంటలకు సోకే చీడపీడలు లేదా తెగుళ్లను గుర్తించి, వాటి నివారణకు సరైన రసాయన లేదా సేంద్రీయ మందుల వాడకంపై సలహాలు సూచనలు చేశారు.ఉద్యాన మిషన్ ద్వారా లభించే ఆర్థిక సహాయం,సబ్సిడీల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మ్యాట్రిక్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో ఉదయకుమార్, మల్లేష్ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

* **మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.44వ వార్డులో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జరిగిన వార్డు సభలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ 44 వార్డులో కౌన్సిలర్ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారని పారిశుధ్య పనులు , మంచినీటి సరఫరా ను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ మాట్లాడుతూ 14 సంవత్సరాల వయస్సు నిండిన అమ్మాయిలకు కాన్సర్ నిరోధక టీకా ను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం లో ఉచితంగా వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బందు వీరయ్య, బందు శ్రీధర్, బద్దం రాజారెడ్డి, బద్దం మధుకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, డిజె సాయిపాల్గొన్నారు

# అక్రమ పట్టాను , నాల కన్వర్షన్ ను రద్దు చేయాలని భారీ ర్యాలీ



ప్రజాస్ఫూర్తి ,జన్నారం :జన్నారం శివారులోని సర్వే నెంబర్ 80 లోని భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపిస్తూ బుధవారం స్థానిక బస్టాండ్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ఎదుట బటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవా విజయ్ కుమార్ మాట్లాడుతూ జన్నారం శివారు సర్వేనెంబర్ 80 లో భూమి గోండుగూడెం గ్రామానికి చెందిన సోయం పారుబాయికి చెందినదిగా ఆరోపిస్తూ, ఆమె భూమిని కొందరు అక్రమార్కులు అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపిస్తూ, ఆ అక్రమ పట్టాను , నాల కన్వర్షన్ ను రద్దు చేయాలని, సంబంధిత భూమిని సోయం పారుబాయికి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదనంతరం తహసిల్దార్ బక్కయ్య కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్, పోలీస్ సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు.

# వాన నీటి సంరక్షణ కోసం ఇంకుడుగుంతల నిర్మాణం చేయాలి

* **మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డులో కూడా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయడానికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 46వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో వార్డు కౌన్సిలర్ ఆయిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి తమ స్పందన తెలియజేశారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా కొంతమందికి పెన్షన్లు రావాల్సి ఉందని, ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారని, సొంత స్థలం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వార్డు మహిళలకి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇంటి ముందు ఇంకుడు గుంతల నిర్మాణం చేసుకోవడం ద్వారా వాననీటిని సంరక్షణ చేయాలని లేనట్లయితే భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఈ ఎండాకాలం చాలామంది ఇంట్లో భూగర్భ జలాలు ఇంకిపోయి, బోర్ వెల్స్ లో నీరు రాక ఇబ్బందులు పడినారని ఇటువంటి ఇబ్బందులు రాకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కూడా ఇంటిముందు ఇంకుడు గుంతల నిర్మాణం చేయాలని అన్నారు. వేసవిలో ప్రజలు తట్టుకోలేని ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని, ప్రతి ఒక్కరు కూడా చెట్లు పెంచడం ద్వారా అదిక ఉష్ణోగ్రతలు తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, టిఎంసి శ్వేత, 33 వార్డ్ కౌన్సిలర్ నాగుల వాసు, 46 వార్డు ఇన్చార్జ్ దంతాల సాయి నవీన్, జూనియర్ అసిస్టెంట్ గౌసుద్దిన్, వార్డు అధికారి రాజేశ్వరి, సి ఓ ఉమారాణి,రోజా,జవాను ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యాశాఖ నిధుల దుర్వినియోగం ఆరోపణలు..

* **మాజీ ఏ.ఓ సహా ఇద్దరి పై ఎఫ్ఐఆర్ నమోదు.**
* **దిక్సూచి పుస్తకాల ముద్రణ నిధుల వినియోగంపై విచారణ..**



జనగామ, ప్రజాస్ఫూర్తి : పదో తరగతి విద్యార్థుల కోసం ముద్రించాల్సిన "దిక్సూచి" పుస్తకాల నిధుల వినియోగానికి సంబంధించి విద్యాశాఖలో జరిగినట్లు ఆరోపణలు ఉన్న అవకతవకల పై మాజీ అకౌంట్స్ ఆఫీసర్ సీహెచ్ శ్రీకాంత్ తో పాటు రూత్విక్ గ్రాఫిక్స్ సంస్థ ప్రతినిధి పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ప్రస్తుత ఏ.ఓ రవి కిరణ్ తెలిపారు. అధికారుల వివరాల ప్రకారం, పదోతరగతి విద్యార్థుల కోసం దిక్సూచి పుస్తకాల ముద్రణకు సుమారు రూ.46.50 లక్షల నిధులు విడుదల చేసి డ్రా చేసినప్పటికీ, సంబంధిత పుస్తకాలు ఇప్పటి వరకు విద్యాశాఖ కార్యాలయానికి చేరలేదని పేర్కొన్నారు. ఈ అంశం గతంలో పనిచేసిన విద్యాశాఖ అదనపు డైరెక్టర్ (ఏ.డీ) సమర్పించిన నివేదిక ద్వారా వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దృష్టికి తీసుకెళ్లగా,ఆయన జిల్లా ఆడిట్ అధికారులతో విచారణ జరిపించి నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు సమాచారం. విచారణలో భాగంగా పదో తరగతి విద్యార్థుల సంఖ్య 4,635 మాత్రమే ఉండగా, 15 వేల పుస్తకాల ముద్రణ అవసరమని ప్రతిపాదించారని,సంబంధిత అనుమతులు, కొనుగోలు కమిటీ ఆమోదాలు, ఓపెన్ టెండర్ విధానాన్ని పూర్తి గా అనుసరించలేదని ఆడిట్ నివేదికల్లో పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని రికార్డులు, డిజిటల్ ఆధారాలు తొలగించబడినట్లు గుర్తించిన నేపథ్యంలో చట్టపరమైన చర్యల కోసం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మాజీ ఏఓ,, రూత్విక్ గ్రాఫిక్స్ సంస్థ ప్రతినిధి విజయ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# వెదురు వస్తువుల తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలంలోని ఇంధనపెల్లి వెదురు వస్తువుల తయారీ కేంద్రాన్ని బుధవారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మంచిర్యాల డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు.వెదురుతో తయారు చేసిన వస్తువులను చూసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ వెదురు ఉత్పత్తులు మరియు శిక్షణ కేంద్రాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని సూచించారు. వెదురు ఆధారిత జీవనోపాదులు, వెదురు ఆధారిత వెదురు ఉత్పత్తులు మరియు స్థిరమైన ఆదాయ వనరుల ప్రాముఖ్యతపై నాయకపు గూడ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. జన్నారంలో ఇసుక కొరతగా ఉందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మరియు ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ఇసుక అందేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని ఇందన్ పెల్లి రేంజ్ కార్యాలయ ఆవరణలో మామిడి మొక్కలను నాటి హరిత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ రామ్మోహన్, ఎఫ్ ఆర్ వో లక్ష్మీనారాయణ, సర్పంచ్ శంకర్ నాయక్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ శిక్షణ

* **సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల పిల్లలకు కూడా అత్యాధునిక సాంకేతిక అవకాశాలు దక్కాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను భవిష్యత్తు సాంకేతికత వైపు నడిపించేందుకు సూర్యాపేట జిల్లా అధికారులు డిజిటల్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య ద్వారా విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ ఫైబర్, సూపర్ టీచర్ ఎడ్యు రిఫార్మ్స్ సంస్థల సహకారంతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నెల రోజుల ఏఐ శిక్షణా కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ శిక్షణా కార్యక్రమం 2026 జూన్ 15 నుండి జూలై 11 వరకు నెల రోజుల పాటు కొనసాగనుంది. మొదటి విడతగా జిల్లాలోని నాలుగు పాఠశాలల్లో దీనిని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో రాణించడానికి ఏఐ అక్షరాస్యత ఎంతో కీలకమని, ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి భారతదేశ డిజిటల్ పరివర్తన ప్రయాణంలో వారిని భాగస్వాములను చేస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ మరియు డిజిటల్ సాధనాలను బాధ్యతాయుతంగా ఎలా వాడుకోవాలో నేర్పడం ద్వారా వారి ఉపాధి అవకాశాలను మెరుగయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా సూర్యాపేట జిల్లాలోని వందలాది మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయితే, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను విస్తరించడానికి ఇదొక రోల్ మోడల్‌గా నిలుస్తుందని విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గఫ్ఫార్, టీఫైబర్, సూపర్ టీచర్ ఎడ్యు రిఫార్మ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమిష్టి కృషితోనే డిపో అభివృద్ధి సాధ్యం : ఎస్.స్వాతి



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.స్వాతి చెంగిచర్ల డిపోకు బదిలీ కావడంతో బుధవారం సాయంత్రం డిపో గ్యారేజీలో ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ స్వాతి డిపో మేనేజర్ గా పనిచేసిన కాలంలో డిపో అభివృద్ధికి విశేష కృషి చేశారని, డిపోను లాభాల బాటలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం స్వాతి మాట్లాడుతూ, డిపో సాధించిన విజయాలు ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమని అన్నారు. ఉద్యోగులు ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రయాణికులకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపోకు చెందిన అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు




# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం జూలూరుపాడు ఎల్లంకి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత గ్రామసభకు ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. గ్రామాలలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకొని రోడ్డు భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని కోరారు. అనంతరం గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఎంవీఐ వెంకట రమణ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎస్సైలు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక పూజలు

* **బతుకమ్మకుంట విజయదుర్గమ్మ ఆలయంలో నిర్వహణ**



జనగామ, ప్రజాస్ఫూర్తి : దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ జనగామ పట్టణంలోని బతుకమ్మకుంట విజయదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.ఆలయంలో విజయదుర్గమ్మ ప్రధాన అర్చకులు ములుగు రాజలింగ ఆరాధ్య ప్రత్యేక పూజలు, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కె. అంజయ్య, బీజేపీ జనగామ పట్టణ కార్యదర్శి దూసరి శివకృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి :పట్టణ పరిధిలోని రాయగిరిలో నిర్వహించే దుర్గామాత 16వ పండుగ జాతర ముగింపు కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయగిరి పట్టణంలో దుర్గామాత అమ్మవారు చాలా ప్రసిద్ధి చెందిన అమ్మవారు అని ఈ దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని రాయగిరిలో దుర్గామాత జాతర ఇంత గొప్పగా నిర్వహించడం చాలా సంతోషమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం బిజెపి ఆధ్వర్యంలో సన్మానం



ప్రజాస్పూర్తి, జన్నారం :మంచిర్యాల జిల్లా జన్నారం మండల అఖిల భారత విశ్వకర్మ సంగం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ ను ఐటీఏల రాష్ట్ర సహకార(టిడిసిసి) బ్యాంకు గోల్డ్ అప్రైజర్అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గా జన్నారం నుండి శ్రీరాముల గంగాధర్ ఎన్నికైన సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఉపసర్పంచ్ అప్పాల జలపతి మాజీ అధ్యక్షులు గోలి చందు, ఎస్టి మోర్చా బద్రీనాయక్, రమేష్ గౌడ్, జన్నారం టౌన్ అధ్యక్షులు రాజారావు, ప్రహ్లాద్, సంతోష్, కనకయ్య, తిరుపతి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజాపాలనలో సమస్య మీది పరిష్కారం మాది



మహబూబాబాద్, ప్రజాస్పూర్తి :మహబూబాబాద్ పట్టణంలోని గుమ్మడూరు లో నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదుల నిర్మాణం పరిశీలించారు.పెద్దవంగర మండలం ఉప్పరిగూడెంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో రైతులందరూ పంట మార్పిడి విధానం, సేంద్రియ ఎరువు వాడకం, ప్రకృతి వ్యవసాయం పై తెలుసుకొని ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు. రైతులకు కావలసిన సమాచారాన్ని పంపిస్తూ భూసార పరీక్షలు నిర్వహిస్తూ, నానో యూరియా వాడకం, సేంద్రియ ఎరువులు, విత్తనాలు, ప్రకృతి వ్యవసాయం పంట మార్పిడి విధానంపై పూర్తిస్థాయిలో సమాచారం అందించాలని తెలిపారు.ప్రస్తుతం కొన్ని కొన్ని ప్రదేశాలలో వరి కొయ్యల కాల్చడం ద్వారా వాతావరణంలో అనేక మార్పులు జరుగుతున్నాయని, అట్టి విధానం ద్వారా భూసారం దెబ్బతింటుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ప్రతి విభాగానికి చెందిన వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని, జరుగుతుందన్నారు, అన్ని శాఖల సమన్వయంతో గ్రామసభలు,వార్డు సభలు,మండల సభలు,జిల్లా సభలు, నిర్వహించి ప్రజల వద్ద నుండి వినతులను స్వీకరించడం జరిగింది అని, క్షేత్రస్థాయిలో అధిక శాతం పెన్షన్, భూ సమస్యల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర ప్రభుత్వ పథకాల అమలుకు దరఖాస్తు చేయడం జరిగిందని అట్టి దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించడం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.గ్రామసభలో సర్పంచ్, గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ గ్రామసభలో పెద్దవంగర మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బోడేపూడి. వేణుమాధవ్, తహసిల్దార్ వినోద్ కుమార్, అధికారులు, స్వయం సహాయక బృందాల సభ్యులు, గ్రామ ప్రజలు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో అద్దె బస్సుల మార్పిడి విధానం సరళతరం చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర హైర్ యజమానుల సంక్షేమ సంఘం**




చౌటుప్పల్, ప్రజాస్పూర్తి: భవిష్యత్తుతో ఆర్టీసీకి అద్దె బస్సుల మార్పిడి విధానాన్ని సరళతరం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర హైర్ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్బ మధుకర్ రెడ్డి సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ పరిధిలోని రిక్కల సత్తిరెడ్డి గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర హైర్ యజమానుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లక్కం ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అద్దె బస్సుల యజమానుల సమస్యల మీద, భవిష్యత్తులో బస్సుల మార్పిడిని ఏ విధంగా సాధించుకోవాలనే అంశాలపై మీద విస్తృత స్థాయి చర్చ కొనసాగింది. అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ కాలపరిమితి ముగిసినందున, మరల ఇదే కార్యవర్గము కాల పరిమితి సభ్యుల ఆమోదంతో పొడిగించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్బ మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సమావేశానికి హాజరైన అద్దె బస్సు యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. మరల రాష్ట్ర కమిటీని పొడిగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అద్దె బస్సుల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అద్దె బస్సుల యజమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకాంతం మహిపాల్ రెడ్డి, కోశాధికారి సత్యంబాబు, అద్దె బస్సుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

**– కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ**



ప్రజాస్పూర్తి, కొత్తగూడెం: మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాలను తిరస్కరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన చర్య అని, ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, కొత్తగూడెం మున్సిపల్ 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించడం ఎన్నికల వ్యవస్థ యొక్క ప్రాథమిక బాధ్యత అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే న్యాయబద్ధంగా విచారణ జరపాలని కోరారు.

# ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి బి ఎల్ ఏ దే కీలక పాత్ర

*** డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**




మహబూబాబాద్, ప్రజాస్పూర్తి : మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని పిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఓటర్ల సవరణ, సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఓటర్ల జాబితా పై కుట్రలు చేస్తుందని వాటిని ఎప్పటికప్పుడు పసిగట్టాలని అన్నారు.నిజమైన ఓటర్లది ఒక్క ఓటును కూడా తొలగించడానికి వీలులేదని అర్హులైన ఓటర్లను తొలగిస్తే అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. బి ఎల్ ఎ లు ఓటర్ల జాబితాను పరిశీలించి బూత్ లెవల్ వారిగా కట్టుదిట్టంగా ఉండాలన్నారు.అక్రమ ఓట్ల తొలగింపు పై నిలదీయాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఓటర్ల సవరణ జాబితా తొలగింపు పై అప్రమత్తతో వ్యవహరించాలి అని ఒక్క ఓటు తొలగించిన ఎన్నికల్ కమిషన్ కు పిర్యాదు చేయాలన్నారు.కొంత మంది వ్యక్తులు రెండు చోట్ల ఓట్లు వేయడం.సంబంధం లేని వ్యక్తులు ఓటు వేయకుండా గ్రామాలలో బి ఎల్ ఎ లు జాగ్రత్త వ్యవహరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంట్ ఇంచార్జి అరికెల నర్సిరెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ ఎండీ, అవేజ్, మాస్టర్ ట్రైనర్ టీపీసీసీ పులి అనిల్ కుమార్ బి ఎల్ ఏ లకు నకిలీ ఓట్లను ఎలా గుర్తించాలి వాటిని ఎలా తొలగించాలని అని సవివరంగా తెలియజేశారు.రానన్న ఎన్నికల్లో ఒక్క నకిలీ ఓటు కూడా ఉండకుండా నిజమైన వ్యక్తుల ఓట్లను తొలగించకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు గణపురం అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, నెల్లికుదురు మండల అధ్యక్షులు,గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,ఇనుగుర్తి మండల అధ్యక్షులు,కూరెల్లి సతీష్,కేసముద్రం మండల అధ్యక్షులు, అల్లం నాగేశ్వరరావు, గూడూరు మండల అధ్యక్షులు,చిట్టే వెంకన్న గౌడ్,బ్లాక్ అధ్యక్షులు ఎదెళ్ల యాదవ రెడ్డి,జిల్లా స్పోక్ పర్సన్ అంబటి మహేందర్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,నాయకులు,మున్సిపాలిటీలకు చెందినా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్,లు వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు మెంబర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,జిల్లా ముఖ్య నాయకులు,మండల నాయకులు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక ధరలపై ఆగ్రహించిన సిపిఐ భారీ ర్యాలీ

*** కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**




మహబూబాబాద్, ప్రజాస్పూర్తి: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో వందలాది మంది సిపిఐ శ్రేణులు స్థానిక ధర్నా చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలంతా ఏకమై మోడీని గద్దె దించుతాం అన్నారు. 12 ఏళ్ల మోడీ పాలనలో అధిక ధరలకు హద్దు లేదు అన్నారు. దేశంలో సామాన్యుడు ధరాభారాలతో నలిగిపోతున్నాడన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ వంట నూనె పప్పులు ఇలా నిత్యవసర ప్రతి వస్తువుపై ధరలు పెంచి కార్పొరేట్లకే దేశ సంపద దోచిపెడుతున్నాడన్నారు. ఒకవైపు నీట్ పరీక్ష లీకై విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం దానిపై నరేంద్ర మోడీ నోరు మెదపలేదన్నారు. వెంటనే సంబంధిత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భర్తరఫ్ చేయాలన్నారు. మోడీ పాలనలో అచ్చేదిన్ కాదని సామాన్యుడు సచ్చేదిన్ అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నిరుద్యోగుల నడ్డి విరిచిందన్నారు. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేస్తూ ఆదాని, అంబానీలకే గులాంగిరి చేస్తూ వారి డబ్బుతోనే ప్రతి ఎన్నికల్లో గెలుస్తుంది అన్నారు. దేశ సంపద కేవలం ఆదాని, అంబానీ జేబులోకే పోతుందని వారికి మాత్రమే ప్రధానిగా మోడీ పని చేస్తున్నాడు అన్నారు. వంటగ్యాస్ ధర 2014లో 500 ఉంటే నేడు వెయ్యి రూపాయలు దాటిందన్నారు. ఈ ఆందోళనలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు పెరుగు కుమార్ రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగ చారి, వరిపెల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు, తండ సందీప్, చొప్పరి శేఖర్, సారిక శ్రీనివాస్, జంపాల వెంకన్న, భైస స్వామి, బందు మహేందర్, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, మేక వీరన్న, కేదాసు రమేష్, అజ్మీరా వేణు, మాలోతు రవీందర్, తురక రమేష్, పోలేపాక వెంకన్న, వంకాయలపాటి చిరంజీవి, ఆబోతు అశోక్ కూరాకుల పాల్, తూటి వెంకటరెడ్డి, మాగం లోకేష్, చిర్ర సత్యనారాయ,మంద భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సంగెం గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో శోభ రాణి




వలిగొండ, ప్రజాస్పూర్తి : మండల పరిధిలోని సంగెం గ్రామాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శోభారాణి సందర్శించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు.మొదటగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసి, నిర్మాణ పనులను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.అనంతరం ఘన ,ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఎస్ ఎల్ డబ్ల్యూ ఎం ను సందర్శించి, సహజ పద్ధతుల్లో సేంద్రియ ఎరువు తయారీకి సంబంధించిన మార్గదర్శకాలను సిబ్బందికి వివరించారు. వ్యర్థాల నుండి సహజసిద్ధంగా తయారయ్యే సేంద్రియ ఎరువుల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు, సేంద్రియ ఎరువుల తయారీ వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ఐకేపీ కేంద్రాన్ని సందర్శించి వరి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, నిల్వ ,రవాణా ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు అదేవిధంగా గ్రామ నర్సరీని సందర్శించి మొక్కలు, నాటారు మొక్కల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం చేపట్టేందుకు ప్రజలను ప్రోత్సహించాలని సంబంధిత బృందానికి ఆదేశించారు. నర్సరీ నిర్వహణ, మొక్కల సంరక్షణ మరియు పచ్చదనం పరిరక్షణలో గ్రామ పంచాయతీ కార్యదర్శిని, వణసేవక్, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు బృందం చేపడుతున్న కృషిని ఆమె అభినందించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, వ్యవసాయాభివృద్ధి మరియు హరితహారం కార్యక్రమాల అమలుపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. జితెందర్ రెడ్డి సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు

# కుంటలు, చెరువులను పరిరక్షించడం అందరి బాధ్యత

**: దుంపల సంపత్**



పాలకుర్తి/జనగామ, ప్రజాస్పూర్తి : సహజ వనరుల పరిరక్షణతోనే భూగర్భ జలాల సంరక్షణ సాధ్యమవుతుందని ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దుంపల సంపత్ అన్నారు. బుధవారం పాలకుర్తి గ్రామ పరిధి లో ఉన్న కుంటలు, కట్టలను సమితి సభ్యు లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, వందల ఏళ్ల క్రితమే భూగర్భ జలాల నిల్వల కోసం గొలుసుకట్టు చెరువులు, కుంటలు ని ర్మించారని తెలిపారు. అయితే ప్రస్తుతం అధికారుల నిర్వహణ లోపం, ఆక్రమణ ల కారణంగా వాటి మనుగడ ప్రశ్నార్థ కంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కుంటల్లో నీటి నిల్వలు ఉండ టం వల్ల భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావుల్లో నీటి మట్టం మెరుగుపడుతుం దని, తద్వారా రైతులకు సాగునీటి స మస్య తగ్గుతుందని పేర్కొన్నారు. అం దువల్ల రైతులు, ప్రజలు, సామాజిక కార్యకర్తలు కలిసి కుంటలను, చెరువు లను పరిరక్షించాల్సిన అవసరం ఉంద న్నారు. కుంటల కట్టలు, మత్తడి, తూ ములు ధ్వంసమైన ప్రాంతాలను గుర్తి స్తున్నామని, కుంటల పరిధిలో అక్రమం గా జేసీబీలతో పనులు నిర్వహిస్తున్న వారి సమాచారాన్ని అందించిన వారికి తగిన నగదు బహుమతి అందజేస్తామ ని తెలిపారు. కుంటల నిర్మాణాలను ధ్వంసం చేస్తున్న వారి వివరాలను రెవెన్యూ, పోలీసు అధికారుల దృష్టికి తీసు కెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్ర మంలో సమితి కార్యదర్శి జీ.సమ్మయ్య, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు దాసరి మధు, కమిటీ సభ్యులు, గ్రామ స్తులు పాల్గొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితితో కలిసి పనిచేయాలనుకునే వారు 7780248326 నంబర్ ను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# కుటుంబ కలహాలు విషాదం..

## తండ్రి మృతికి దారితీసిన ఘర్షణ

*** కొడుకుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

తరిగొప్పుల /జనగామ, ప్రజాస్పూర్తి : జిల్లా లోని తరిగొప్పుల మండలం అక్క రాజుపల్లి గ్రామంలో కుటుంబ కలహాలు విషాదానికి దారితీశాయి.తండ్రి,కొడుకు మధ్య జరిగిన ఘర్షణలో తీవ్రంగ గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన జంగిటి రమేష్ (42) మంగళవారం రాత్రి తన ఇంటి కి నాటుకోడి తీసుకువచ్చి కూర వండాలని భార్య అనూషను కోరాడు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య వా గ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమం లో తండ్రి, కొడుకు మధ్య కూడా మాటా మాటా పెరిగి ఘర్షణకు దారితీసినట్లు సమాచారం. ఆ సమయంలో కోపోద్రిక్తుడైన కొడుకు గణేష్ ఇంట్లో ఉన్న రోకలి బండ తో రమేష్ తల పై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయ పడిన రమేష్ ను కుటుంబ సభ్యులు, స్థానికులు జనగామ ఏరియా ఆసుపత్రి కి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసు పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్ ఉ స్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలి సింది. మృతుడి సోదరుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి తెలి పారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# చిన్నారుల కలలకు రంగులు అద్దె విద్యాలయాలు ప్లే స్కూళ్లు

*** బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



జీడిమెట్ల, ప్రజాస్పూర్తి : చిన్నారుల కలలకు రంగులు అద్దె విద్యాలయాలు ప్లే స్కూళ్లని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ ఎన్టీఆర్ నగర్ లో కరస్పాండెంట్ ఉపేందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సిద్ధార్థ స్మార్ట్ కిడ్స్ స్కూల్" ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, ట్రస్మా ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, టీయూడబ్ల్యూజె ఐజేయూ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

*** మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్**




ప్రజాస్పూర్తి, మెదక్ జిల్లా: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ పట్టణంలోని 14, 15 వార్డులలో వార్డు సభ ల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చేపట్టుచున్న వివిధ కార్యక్రమాలు వ్యర్థ పదార్థాల నిర్వహణ, ఇంటి వద్ద వివిధ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు వంటి పలు అంశాలపై మున్సిపల్ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలు వార్డులలో గల వివిధ సమస్యల గురించి తెలపడంతో సమస్యల పరిష్కారం విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై నవీన్, కౌన్సిలర్ దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, సంబంధిత వార్డుల వార్డు అధికారులు, మున్సిపల్ ఇతర సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలి

**: మోకు కనకారెడ్డి..**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రం లోని మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదా రులు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెం బర్లు కేటాయించి, తాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి కనీస మౌలిక సదుపాయా లు కల్పించాలని సీపీఎం జిల్లా కార్య దర్శి ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మెమోరాం డం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులు గత 13 సంవత్సరాలుగా వివిధ సమ స్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పేరుతో పేదల ప్లాట్లు తీసుకున్నప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో వందలాది కుటుంబాలు నష్టపోయాయని పేర్కొన్నారు. ఇందిర మ్మ లబ్ధిదారులు స్వంతంగా ఇళ్లు ని ర్మిం చుకున్నప్పటికీ ఇంటి నెంబర్లు లేక పోవడం, తాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సౌకర్యాలు అందుబాటులో లేక పోవడంతో అక్కడ నివాసం ఉండలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెం టనే స్పందించి ఇంటి నెంబర్లు కేటా యించడం తోపాటు అన్ని మౌలిక వస తులు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ని ర్మాణం సందర్భంగా ఇళ్లు కోల్పోయిన 72 మంది అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. పేదల సమస్యల ను గుర్తించి ప్రభుత్వం, జిల్లా అధికారు లు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సంచు విజేందర్, మూడో వార్డు కౌన్సి లర్ బూడిద జ్యోతి, ధర్మ బిక్షం, గుండు శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: చిన్ననాటి నుంచి కలిసి చదువుకున్న స్నేహితులు తమ మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి స్నేహబంధం, మానవత్వాన్ని చాటుకున్నారు. కొత్తగూడెం పట్టణంలోని శ్రీ రామచంద్ర పాఠశాలలో 10వ తరగతి (1994-95 బ్యాచ్) విద్యార్థులలో ఒకరైన పంది శివకుమార్ ఆకస్మిక మరణంతో తోటి మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. శివకుమార్ కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో బ్యాచ్‌కు చెందిన మిత్రులు కలిసి రూ.1,02,000లను సేకరించారు. గాజులరాజం బస్తీలోని శివకుమార్ నివాసంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గడ్డం శాంతిప్రియ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం సతీష్ కుమార్, యెర్రా లింగేష్, వేణు, తోట రమేష్, జక్కుల విజయ్, ఆలూరి మురళి, బొబ్బల వెంకట్, అక్తర్, జి. రాంచందర్, మంగ రాంచందర్, అచ్చి నాగరాజు, కంచర్ల సతీష్, పప్పు సురేష్, శివ, ముంతాజ్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## వాన నీటి సంరక్షణ కోసం ఇంకుడుగుంతల నిర్మాణం చేయాలి

*** మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డులో కూడా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయడానికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 46వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో వార్డు కౌన్సిలర్ ఆయిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి తమ స్పందన తెలియజేశారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా కొంతమందికి పెన్షన్లు రావాల్సి ఉందని, ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారని, సొంత స్థలం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వార్డు మహిళలకి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇంటి ముందు ఇంకుడు గుంతల నిర్మాణం చేసుకోవడం ద్వారా వాననీటిని సంరక్షణ చేయాలని లేనట్లయితే భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, టిఎంసి శ్వేత, 33 వార్డ్ కౌన్సిలర్ నాగుల వాసు, 46 వార్డు ఇన్చార్జ్ దంతాల సాయి నవీన్, జూనియర్ అసిస్టెంట్ గౌసుద్దిన్, వార్డు అధికారి రాజేశ్వరి, సి ఓ ఉమారాణి,రోజా,జవాను ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి :రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి రానున్న వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాబోవు వర్షాకాలం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, లోతట్టు ప్రాంతాల్లో ముంపు పరిస్థితులు, చెరువులు, కాలువల పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు సరదాగా చెరువులు, కాలువల వద్దకు ఈతకు వెళ్లకుండా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరా, విద్యుత్ అంతరాయాల నివారణ, పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య సేవలు, రహదారుల మరమ్మతులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలు , జనాభా సమీకరణ ప్రదేశాలలో తరచూ శానిటేషన్ నిర్వహించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వెయ్యాలని, డ్రైనేజ్ లు పొంగకుండా చర్యలు తీసుకోవాలని ,మిషన్ భగీరథ, తదితర ట్యాంకులను తరచూ శుభ్రపరచాలన్నారు. జూన్ 15 నుండి పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణ, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా రెండు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలోని వాటర్ ట్యాంకులు, మరుగుదొడ్లు, క్లాస్ రూములు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలలో ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు

## లైసెన్స్ లేని విత్తనాల షాపులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం




వలిగొండ, ప్రజాస్ఫూర్తి :లైసెన్స్ లేకుండా విత్తనాల విక్రయాలు చేపడుతున్న షాపులపై వెంటనే చర్యలు తీసుకొని నకిలీ విత్తనాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం మండల కమిటీ సభ్యుల శాఖ కార్యదర్శుల ప్రజా సంఘాల మండల అధ్యక్ష కార్యదర్శులు సమావేశం సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న బాలరాజు రాజయ్య స్వామీలు మాట్లాడుతూ గత పంటలో నకిలీ విత్తనాల వల్ల రైతులు పెద్ద ఎత్తున దాన్యంలో తాలువచ్చి మోసపోవడంతో పాటు నష్టపోయారని పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న విత్తనాల షాప్ ల వల్ల రైతులకు ఈ పరిస్థితి వస్తుందని లైసెన్సు లేని షాపులపై వెంటనే తహసిల్దార్ మరియు ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు అనేక విత్తనాల షాపుల్లో నకిలీ విత్తనాలను తీసుకొచ్చి రైతులను మోసం చేస్తున్న వారిపై తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రస్తుత సీజన్ కు రైతులకు పురుగుమందులు, సరిపడా ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీలో అందే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి గణపతి రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్కూరి ముత్యాలు, రామచందర్, దుబ్బ లింగం,కవిడే సురేష్, బూడిద మనమ్మ,నాయకులు దొడ్డి బిక్షపతి,కొందూరు సత్తయ్య,చేగురి నగేష్,కొమ్ము స్వామి, ఎటెల్లి నరసింహ,వేముల అమరేందర్, ధ్యానబోయిన యాదగిరి,రుద్రపల్లి లింగయ్య,దండు వేణు,తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై నిఘా పెట్టాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పి లక్ష్మీనారాయణతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తి గ అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, కౌన్సెలింగ్ లు ఇవ్వాలని సూచించారు. విద్యా సంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యార్థులను దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉంచేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ , వార్డు స్థాయిలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, వాటి కార్యకలాపాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అదే విధంగా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ డ్రగ్స్ సరఫరా, నిల్వ మరియు వినియోగంపై కఠిన తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేసి డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా చూడాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

*** జిల్లా ఎస్పీ డా. శబరీష్.**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో "అరైవ్ అలైవ్ కార్యక్రమం రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్.ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు రహదారి భద్రత, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఎస్పీ గ్రామ పంచాయతీ సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకపోవడం వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవిస్తోందని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామ పంచాయతీలు అమలు చేస్తున్న "నో హెల్మెట్ - నో ఎంట్రీ" నిర్ణయం అభినందనీయమని, ఈ నిర్ణయం తీసుకున్న గ్రామాల సర్పంచులను ప్రత్యేకంగా అభినందించారు. "మన ఊరు - మన బాధ్యత"కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు."నో హెల్మెట్ - నో ఎంట్రీ" విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తామని,ట్రాఫిక్ నియమాలను విధిగా పాటిస్తామని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తమ గ్రామాలను మరింత సురక్షితంగా తీర్చిదిద్దుకుంటామని, గంజాయి అనే మహమ్మారిని తమ గ్రామాల్లోకి రానివ్వబోమని గ్రామ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించడం సంతోషకరమని ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్న ఎస్పీ, గంజాయి విక్రయాలు లేదా సరఫరా గురించి 8712656999 నంబర్‌కు పక్కా సమాచారం అందించిన వారికి రూ.5,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం, వాహన నంబర్ ప్లేట్లలో మార్పులు చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ట్రాక్టర్ల వెనుక భాగంలో ఎరుపు రంగు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ గ్రామసభలో రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్, గూడూరు సి.ఐ వినయ్, ఎస్.ఐ గిరిధర్,ఎం.ఆర్.ఓ నాగభవాని, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ సునీత, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవాలి – జిల్లా కలెక్టర్



ప్రజా స్ఫూర్తి, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: పిల్లలు లేని దంపతులు ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే తప్పనిసరిగా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ మార్గదర్శకాల ప్రకారం చట్టబద్ధమైన విధానంలోనే దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. చట్టబద్ధ ప్రక్రియలను పాటించకుండా మధ్యవర్తుల ద్వారా లేదా అనధికారికంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యల వల్ల భవిష్యత్తులో పిల్లలు , కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన దుర్గం లింగయ్య - రేణుక దంపతులకు చట్టబద్ధమైన బంధువుల దత్తత ప్రక్రియ ప్రక్రియ పూర్తయిన అనంతరం అడాప్షన్ ఆర్డర్ ప్రతిని జిల్లా కలెక్టర్ అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మరియు సంబంధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రామవరంలో మురుగునీరు సరఫరా



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: పట్టణ పరిధిలోని సింగరేణి కార్మికవాడ ప్రాంతమైన రామవరం వెల్ఫేర్ సెంటర్ ఏరియాలో బుధవారం మంచినీటి పైపులైన్లలో మురుగునీరు సరఫరా అయ్యింది. సింగరేణి ఫిల్టర్ బెడ్ ద్వారా వస్తున్న నీటిలో మురుగు నీరు కలిసినట్లు కనిపించడంతోపాటు దుర్వాసన రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. నీటి నాణ్యతపై స్థానికులు వీడియోలు చిత్రీకరించి సామాజిక మాధ్యమాల గ్రూపుల్లో పంచుకున్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున కలుషితమైన నీటిని తాగడం వల్ల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. సింగరేణి ఫిల్టర్ బెడ్ ద్వారా సరఫరా అయ్యే తాగునీరు మురికిగా రావడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నీటి నమూనాలను పరీక్షించి, సమస్యకు కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సింగరేణి అధికారులు దృష్టి సారించాలని, పైపులైన్ లీకేజీలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వారికి కఠిన శిక్షలు

**: ఎస్ఐ శ్రావణ్ కుమార్.**

*** ఒక్కరికి నాలుగు రోజుల జైలు, రూ.10 వేల జరిమానా**

లింగాల ఘణపురం / జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు ఏజేఎఫ్ సీఎం కోర్టు న్యాయమూర్తి కె. సందీపా కఠిన శిక్షలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన నలుగురు వ్యక్తులకు రూ.10 వేల చొప్పున మొత్తం రూ.40 వేల జరిమానా విధించగా, మరో వ్యక్తికి రూ.10 వేల జరిమానాతో పాటు నాలుగు రోజుల జైలు శిక్ష విధించారు. జైలు శిక్షకు గురైన వ్యక్తి పెంతల యాకయ్య (45), లింగాల ఘణపురం మండలం,పటేల్ గూడెం గ్రామానికి చెం దినవారని తెలిపారు. ఈ సందర్భంగా మండల పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ,మద్యం సేవించివాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని పేర్కొన్నారు. మద్యం సే వించి వాహనం నడిపే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్క రూ ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించి సురక్షితంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.




# అంచెలంచెలుగా.. అభివృద్ధికి కృషి

- ముగిసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలు
- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపాలిటీ అంచెలంచెలుగా.. అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్ అధ్యక్షతన బుధవారం సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ హాజరయ్యారు. అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు హాజరై సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపల్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మున్సిపల్ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్ వార్డు లో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వార్డు ప్రజలను కోరారు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్ ల సహకారంతో పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర నాయక్, విద్యుత్ శాఖ ఏఈ సతీష్, కాంగ్రెస్ నాయకులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన దేవాలయం.. భక్తులతో సందడే.. సందడి..



రఘునాథపల్లి , ప్రజాస్ఫూర్తి : రఘునాథపల్లి మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో బుధవారం చివరి అధికమాసం కావడంతో ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది... మహిళలు ప్రత్యేక పూజలు నైవేద్యం ఏర్పాటు చేయగా సంప్రదాయంగా 33 రకాల చొప్పున నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు... ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు... ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ రేణుక దంపతులు మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో. పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని దేవుని కోరుకున్నారు... భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. కుంకుమ అభిషేకాలు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వాసవి క్లబ్.. వనిత క్లబ్ రఘునాథపల్లి స్టేషన్ వారి ఆధ్వర్యంలో అమ్మవారికి 33 రకాల వాయినాలు సమర్పించారు... ఈ కార్యక్రమంలో కూరెల్ల చిన్న ఉపేందర్ ఓరుగంటి శంకర్ లింగం బచ్చు చిరంజీవిలు లగిశెట్టి లింగయ్య పజ్జూరి రాజు కూరేళ్ల వినయ్ కుమార్ తుమ్మలపల్లి సోమేశ్వర్ మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఈనెల 17న జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి

* **కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : ఈనెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాకు రానున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం ఆయన జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల నిమిత్తం నల్గొండ జిల్లాకు వచ్చిన మంత్రి మాన్యం చెల్క ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 17న సాయంత్రం కనగల్ సమీపంలో హ్యాం రోడ్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారని ,అనంతరం ధర్వేశిపురం ఎల్లమ్మ దర్శనం చేసుకొనున్నారని తెలిపారు. పంచాయతీరాజ్ కి సంబంధించి మరో 7,000 కోట్ల రూపాయలతో నూతన రహదారులు నిర్మించనున్నట్లు చెప్పారు. హ్యాం రోడ్ల లో భాగంగా మొదటి ప్యాకేజీ కింద సిఆర్ఎఫ్ ద్వారా 300 కోట్ల రూపాయలతో ధర్వేశిపురం నుండి గుర్రంపోడు, కొండమల్లేపల్లి నుండి డిండి వరకు డబుల్ రోడ్డు చేపట్టడం జరిగిందని, మొత్తం 1334 ప్యాకేజీలుగా విభజించామని, 13000 కోట్ల రూపాయల పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. శంకుస్థాపన అనంతరం తెలంగాణలోనే భారీ బహిరంగ సమావేశాన్ని కనగల్ సమీపంలో ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నల్గొండ పట్టణాన్ని తెలంగాణలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు.

# జగద్గిరి నగర్ లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి :. కార్పొరేషన్ రద్దు అయిన నాటినుండి అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం జగద్గిరి నగర్ లో ఆయన పర్యటించి సమస్యను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మున్సిపల్ అధికారులు సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. జగద్గిరి నగర్ లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని పలు దఫాలుగా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ఈ సమస్య పరిష్కారం మంచినీటితో మురుగునీరు కలిసి ప్రవహిస్తున్న వలన ప్రజల కుళాయిలలో మురుగునీరు రావడం ఇక్కడ గత కొన్ని రోజులుగా పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలోనే సమస్య ఎంత జటిలంగా ఉంటే రానున్న వర్షాకాలంలో ఎలా ఉంటుందని ప్రశ్నించారు.వెంటనే మునిసిపల్ అధికారులు, జలమండలి అధికారులు



స్పందించి సమస్య పరిష్కరించకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు, జలమండలి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్. విజయ్. శ్రీనివాస్ రాకేష్. లత. పద్మ. ఉమా. లావణ్య. కనకమ్మ. బస్తీవాసులు పాల్గొన్నారు

# విద్యాభ్యాసం ద్వారానే మనలోని అజ్ఞానాన్ని రూపుమాపవచ్చు

* **బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : విద్యాభ్యాసం ద్వారానే మనలోని అజ్ఞానాన్ని రూపుమాపవచ్చని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. విద్యాభ్యాసంలో తమ పేదరికం ఎప్పటికీ అడ్డు కాదు అంటూ ఈ కళాశాల విద్యార్థులు 2026వ సంవత్సరంలో సాధించిన ఫలితాలే నిదర్శనం. ఈ క్రమంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సులో జీ. భాగ్యశ్రీ (981) మార్కులు సాధించగా, ఎం.ఎల్.టీ కోర్సులో కే. పూజిత (970) మార్కులు సాధించగా, కంపెనీ సెక్రటరీ కోర్సులో ఏ. అక్షయ (966), టీ.రోషిని (966) మార్కులు సాధించగా, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులో ఎం. లిఖిత (943), పి. శ్రీహరి (936) సాధించగా, ఎంపీసీ 2 లో 1000 మార్కులకు గాను పి. జోష్ణ (981), వి.వర్షిత (951), వడ్ల వర్షిత (940) సాధించగా, బైపిసి 1 లో 470 మార్కులకు గాను వాలియా జబీన్ (428) సాధించగా, సిఇసి 2 లో 1000 మార్కులకు గాను బి. సంజన (839) మార్పులను సాధించగా, హెచ్ ఈసి 2 లో 1000 మార్కులకు గాను కె. మాలతి (882) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ



ఫలితాలతో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విద్యార్థులను బుధవారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ విద్యాభ్యాసం ద్వారానే మనలోని అజ్ఞానాన్ని రూపుమాపవచ్చని నమ్మే మా నాన్నగారైన "కె. ఎం.పాండు" సంకల్పానికి నిదర్శనంగా ప్రతి నిరుపేద విద్యార్థులకు ఉపాధి కల్పనతో కూడిన ఉన్నత విద్యను అందించాలనే ధ్యేయంతో ఏర్పాటు చేసిన ఈ వొకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఇదేవిధంగా ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని ఆశీర్వదించారు. రానున్న రోజుల్లో నిరుపేద విద్యార్థులకు ఉపాధిని కల్పించే మరిన్ని కోర్సులను ప్రారంభించడంలో కళాశాల ప్రిన్సిపల్ లకు నా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విద్యార్థుల ప్రవేశాలకు అనుగుణంగా అదనపు తరగతి గదులను నిర్మింప చేస్తామని, సుదూర ప్రాంతాల నుండి విద్యాభ్యాసం కోసం పాఠశాలకు వచ్చే కళాశాల సిబ్బంది, విద్యార్థుల కోసం బస్టాప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కే.ఎం. పాండు గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్, కళాశాల సిబ్బంది, వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ నారాయణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్య రంగాల పరిరక్షణకు దశలవారి ఉద్యమాలు

* **కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : అట్టడుగు పేదలకు ప్రభుత్వ విద్య, వైద్య రంగాలు ప్రజల ప్రాథమిక హక్కులని, వాటి పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా దశలవారి పోరాటాలు నిర్వహించనున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు పేర్కొన్నారు. హనుమంతరావు నగర్ కాలనీలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు చీపిరి యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన కేవిపిఎస్ జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ,విద్య అనేది సామాజిక అభివృద్ధికి మూలస్తంభమని, గ్రామీణ పేదలు,దళితులు,బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలే వారికి ఆశాకిరణాలని అన్నారు. రాష్ట్రంలో 12వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి వాటి స్థానంలో పరిమిత సంఖ్యలో మండల కేం



ద్రాలలో 4000 పాఠశాలలు నెలకొల్పాలని ప్రభుత్వం చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడం ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. పల్లెల్లో విద్యా సదుపాయాలు తగ్గిపోతే విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పాఠశాలలు,ఉపాధ్యాయుల కొరత,మౌలిక వసతుల లేమి వంటి సమస్యలు ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పేద కుటుంబాలకు నాణ్యమైన విద్య అందకపోతే సామాజిక అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గురుకులాల విస్తరణ పేరుతో సంక్షేమ హాస్టళ్లను బలహీనపరిచే చర్యలు సరికాదని,దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.24న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కోట్లాదిమంది దళితులకు రాజ్యాంగ హక్కులను దూరం చేస్తుందని తద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16లను తిరస్కరిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, మందుల మహేందర్, జిల్లా సహాయ కార్యదర్శి శేషం ప్రశాంత్,మాజీ వార్డు కౌన్సిలర్ శాగంటి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డీజీ (ఆపరేషన్స్) అనిల్ కుమార్ జిల్లా పర్యటన.. ఘన స్వాగతంతో ఆహ్వానం



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన డీజీ (ఆపరేషన్స్) అనిల్ కుమార్ కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పూల మొక్కలను అందజేసి ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం డీజీ (ఆపరేషన్స్) అనిల్ కుమార్ సాయుధ పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా భద్రతకు సంబంధించి అమలు చేస్తున్న చర్యలపై అధికారులు ఆయనకు వివరించారు. రహదారి ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం విజయవంతం కావాలని అధికారులు ఆకాంక్షించారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం నావంతు కృషి చేస్తా

* **పర్యావరణ జాతీయ అవార్డు గ్రహీత.దైద హర్షిత్**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రం, ఇందిరా నగర్ కు చెందిన దైద హర్షిత్ ఈ సంవత్సరం 9వ తరగతి చదువుతున్నాడు.చిన్న తనం నుంచే పర్యావరణ కోసం కృషి చేస్తున్నాడు. వారి ఇంటికి వచ్చి మొక్కలు



కావాలని అడిగిన వారికి మొక్కలు ఇస్తూ ఉంటాడు. బుధవారం బ్లుకోర్టులో పీసీ గా విధులు నిర్వహిస్తున్న వినయ్ కి మొక్కలు పంపిణి చేశారు.రానున్న రోజుల్లో మొక్కలు లేకుంటే ప్రకృతి వైపారీత్యాల వల్ల మానవులు ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందాని తెలుసుకొని అడిగిన వారికి వేంటనే మొక్కలు ఇస్తువుంటానని హర్షిత్ తెలిపాడు నాతో పాటు మీరు అందరు ప్రకృతి కోసం మొక్కలు నాటలని కోరారు. మా తండ్రి కూడా మొక్కలు నాటుతాడు కాబట్టి నేను కూడా చదువు కుంటూ మొక్కలు నాటుతున్నాను అని అన్నాడు.

భవన నిర్మాణ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి:

# బీఆర్ఎస్, బీఆర్టీయూల మద్దతు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: భవన నిర్మాణ రంగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్న కొండూరు చౌరస్తాలో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల భవన నిర్మాణ కార్మికుల సంఘం నిర్వహిస్తున్న సమ్మెకు బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఎత్తివేసే కుట్రలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 55సంవత్సరాల నిండిన కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ నాయకుడు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, ఊదరి యాదయ్య, గుండెబోయిన రాములు, బి నరసింహ, చుక్క యాదయ్య, గౌరవ అధ్యక్షుడు బండారి మార్క్, దశరధ, బద్రి గాలయ్య, లందగిరి వెంకటేశం, ఎర్రం శ్రీనివాస్, సుర్వి యాదయ్య గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, రాకేష్, మున్నా, చెన్నగోని వెంకటేశం, బాతరాజు మహేష్, గజ్జల రాజు, బోడ నాగరాజు, యాదగిరి, లింగస్వామి, చామల వెంకటేష్, నరసింహ, వెంకటేష్, బిక్షపతి, రాజు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువు జీవితాలను మారుస్తుంది

**: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : చదువు జీవితాలను మారుస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. జూలై 1న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని వసతులు కల్పించాలని, ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని కూడా పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక 6 కోట్ల రూపాయలతో తిప్పర్తి మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సంపత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# గాంధీనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

* **ప్రజా-పోలీసు సంబంధాల బలోపేతానికి కమ్యూనిటీ పోలీసింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 70 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని 45 వాహనాలను తాత్కాలికంగా సీజ్ చేశారు.సంబంధిత వాహన యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి తమ వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన, ప్రజల రక్షణ, భద్రతాభావం కల్పించడంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు లేదా నేరచరిత్ర కలిగిన వ్యక్తులు ఆశ్రయం పొందుతున్నారా అనే విషయాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.ఎవరైనా కొత్త వ్యక్తులు అద్దెకు ఇల్లు తీసుకోవడానికి వస్తే వారి పూర్తి వివరాలు సేకరించడంతో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనే నమ్మకాన్ని పెంపొందించడం,ప్రజాపోలీసు సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్, ఫోన్ కాల్ బ్లాక్‌మెయిల్, ఓటీపీ మోసాలు, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్స్, ఫేక్ లింకుల ద్వారా జరిగే సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద కాల్స్, సందేశాలకు స్పందించకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ తనిఖీల సందర్భంగా జూబి స్నిఫర్ డాగ్‌తో పాటు పోర్టబుల్ ఫింగర్‌ప్రింట్ డివైస్‌లను వినియోగించినట్లు అదనపు ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం, వారి వివరాలను ధృవీకరించడం, నేరస్తులను గుర్తించడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తున్నామని చెప్పారు.

# అన్ని రంగాలలో నల్లగొండ జిల్లాలో అభివృద్ధి పరిచేందుకు కృషి

* **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : నీటిపారుదల,రహదారులు, వ్యవసాయం,అన్ని రంగాలలో నల్గొండ జిల్లాను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా అంతటికి సాగునీరు అందించి జిల్లాను సస్యశ్యామలం చేయడమే ధ్యేయమన్నారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద పెండింగ్లో ఉన్న మైనర్లు, సబ్ మైనర్ల పై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ,పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్ రెడ్డి,ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిచ్చయ్య, పౌర సరఫరాల డిఎం రామ్ పతి నాయక్, ఇతర అధికారులు ఉన్నారు .

# అర్హులందరికీ ఎన్.ఎఫ్.బి.ఎస్ ద్వారా ఆర్థిక సహాయం అందించాలి

* **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రజల భాగ స్వామ్యం తోనే గ్రామాల సమగ్ర అభివృ ద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా బచ్చన్నపేట మండలం రామ చంద్రపురం గ్రామంలోని రైతు వేదిక లో నిర్వహించిన గ్రామసభకు ఆయన ము ఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ, పర్యా వరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపట్టాల్సిన కార్యక్రమాలపై గ్రామ స్తులకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాల ని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం లేదా తగులబెట్టడం చేయరాదని సూ చించారు. గ్రామాల్లో ఇసుక, తాగు నీరు తదితర సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 18004256605 కు ఫోన్ చేసి అధికారుల దృష్టికి తీసుకురా వాలని ప్రజలకు సూచించారు. గ్రామాని కి చెందిన బాలమణి అనే మహిళ తన భర్త మరణించిన నేపథ్యంలో పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, ముందు గా నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద వారం రోజుల్లో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రంగారావు, ఎంపీడీఓ, సర్పంచ్ వినోద్, ఉపసర్పంచ్‌తో పాటు వ్యవసాయ, వై ద్య, ఆరోగ్య తదితర శాఖల అధికారు లు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం వెంటనే ధరలు తగ్గించాలి : సీహెచ్ రాజారెడ్డి




జనగామ, ప్రజాస్ఫూర్తి : కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వరుసగా పెంచుతూ ప్రజల పై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి విమర్శించారు. పెంచి న ధరలను వెంటనే తగ్గించాలని ఆయ న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ధరల పెంపుకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేం ద్రం లోని ఆర్టీసీ చౌరస్తా వద్ద సీపీఐ ఆ ధ్వర్యం లో రాస్తారోకో నిర్వహించి నిర సన తెలిపారు. ఈ సందర్భంగా రాజా రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ల ధరలను పలుమార్లు పెంచి ప్రజలు భరించలేని పరిస్థితిని సృష్టిం చిందన్నారు. ఇంధన ధరల పెంపు ప్ర భావం నిత్యావసర వస్తువుల ధరల పై పడటంతో సామాన్య ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తోందని ఆందోళన వ్యక్తం చేశా రు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యద ర్శులు ఆది సాయన్న,ఆకుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి సోప్పరి సోమయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు మోటే శ్రీశైలం, మహిళా సంఘం జిల్లా అధ్యక్షు రాలు యాదలక్ష్మి, పుప్పాల ఐలయ్య, సుదర్శన్, బాణాల వెంకన్న, గోలనుకొం డ నాగరాజు, ఏశమ్మ, హేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలకు అన్యమైన విద్యను అందించేందుకు కృషి


* **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి: తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ తో పాటు, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క లో 44 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులు రేపటినుండిప్రారంభమవుతాయని, అవసరమైతే కోటి రూపాయల వరకు ఖర్చు చేసి మంచి భవనాన్ని నిర్మిస్తామని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉర్దూను రెండవ భాషగా చేయడం జరిగిందని, సచార్ కమిటీ సిఫారసుల మేరకు ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. విద్య, ఉద్యోగాలలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని, అలాగే బొట్టు గూడా పాఠశాలలో సైతం చిన్న తరగతుల నుండే విద్యార్థులకు ఏఐ లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ ను కూడా బొట్టుగూడ పాఠశాలలా తీర్చిదిద్దుతామని మంత్రి వెల్లడించారు. ముస్లిం మైనార్టీలకు 10 కోట్ల రూపాయలతో షాదీఖానా నిర్మించనున్నామని,పట్టణ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే కార్పొరేటర్ల దృష్టికి తీసుకురావాలని, లేదంటే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. పేద ముస్లిం మైనార్టీలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, అలాగే ఎక్కడైనా స్థలం ఉంటే ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధానతనిస్తున్నదని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్య, వైద్యం నినాదంతో ముందుకు వెళ్తున్న ఆర్&బి శాఖ మంత్రి ఆదేశాల మేరకు పేద వారందరికీ నాణ్యమైన విద్యను ,వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని, ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రరావు, మౌలానా సిద్ధికి, బషీర్, అక్బర్ ఖాన్, స్థానిక కార్పొరేటర్ ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.అనంతరం మంత్రి కలెక్టర్ కార్యాలయం వెనకవైపున ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. చిన్న చిన్న మరమ్మతులన్ని పూర్తి చేసి జులై లో గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.18 సంవత్సరాలు నిండని బాలికను వివాహం చేసుకోవడం, ఆమె అంగీకారం తెలిపినా కూడా చట్టం దృష్టిలో అది తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ప్రేమ పేరుతో మైనర్ బాలికను తీసుకువెళ్లడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలు కూడా తీవ్రమైన నేరాల కింద పరిగణించబడతాయని హెచ్చరించారు. బాలల రక్షణ కోసం పోక్సో చట్టం కఠినంగా అమలవుతోందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, సీఐ లు మహేష్, రాజశేఖర్ రెడ్డి, జర్జ్, ఎసైలు, సిబ్బంది పాల్గొన్నారు

# డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై తీవ్ర భారం

* **సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**



నల్గొండ, ప్రజాస్ఫూర్తి : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపిందని, ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు, ప్రజలు మండుటెండలను సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేశారు. ఈ ధర్నాలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ,బి జగన్ జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు నేతృత్వంలోని కళాకారుల బృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఆలపించిన చైతన్య గీతాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్గూరి నర్సింహా, బంటు వెంకటేశ్వర్లు, గురిజ రామచంద్రం,ఆర్ అంజచారి,టి. వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య తూము బుచ్చిరెడ్డి, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలతో గ్రామాల అభివృద్ధి

* **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రామ సభలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, పరిసరాల పరిశుభ్రత , అవగాహన కార్యక్రమం నిర్వహించి పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు, పౌరులు లతో కలిసి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించడం జరిగినది. పౌరులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. పరిసరాల పరిశుభ్రత, అరైవ్ అలైవ్ ఈ అవగాహన ర్యాలీ, అవగాహన సదస్సుకు జిల్లా కలక్టర్ ప్రతిమా సింగ్,అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్,ఎస్పీ శ్రీనివాస్ రావు హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. పౌరులతో కలసి ర్యాలీ నందు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని గ్రామసభలతో ప్రజా సమస్యల పరిష్కారం పచ్చదనం, పారిశుధ్యంపై దృష్టి సారించాలి తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ పక్కాగా జరగాలని,బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదన్నారు. అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రోడ్డు ప్రమాదాల నివారణలో, రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అధికారులు సంకల్పంతో పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు భద్రత అంటే రోడ్డు పై ప్రయాణం చేసే సమాజంలో ప్రజలు, వాహనదారులు సురక్షితంగా గమ్యం చేరడమన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి ,తూప్రాన్ ఆర్డీవో బావయ్య పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యం

* **డీజీపీ అనిల్ కుమార్**




జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రజల భాగ స్వామ్యం, సహకారంతోనే రోడ్డు ప్రమా దాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆపరేషన్స్ డీజీపీ అనిల్ కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వ ర్యం లో జిల్లా కేంద్రంలోని మాంగళ్య కల్యాణ వేదికలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రహదారి భద్రత అవగాహన కా ర్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగ ల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి డీజీపీ జ్యోతి ప్రజ్వలన చేసి కా ర్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లం ఘించడం వల్ల కలిగే ప్రమాదాలపై జా గృతి కళాబృందం, ట్రాఫిక్ పోలీసులు అవగాహన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవింగ్ ప్రతిభ కనబరిచిన పోలీసు, ఆర్టీసీ డ్రైవర్లకు డీజీపీ ప్రశంసాపత్రాలు అందజేశారు. యువతకు హెల్మెట్లు, ఆ టో డ్రైవర్లకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం ట్రాఫిక్ నిబంధన లు తప్పనిసరిగా పాటిస్తామని యువ తతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమం లో డీసీపీలు రాజ మహేంద్ర నా యక్, అంకిత్ కుమార్, ధార కవిత, అ దనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ లు భీమ్ శర్మ, నర్సయ్య, సత్యనారాయణతో పాటు వెస్ట్ జోన్, ట్రాఫిక్ విభాగాల కు చెందిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు తది తర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ పర్సన్స్ అనుభవాలు అందరికీ మార్గదర్శకాలు

**: ప్రభుదయాళ్**




ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: అఖండమైన సర్వీసుతో విశేషమైన అనుభవాన్ని గడించి పదవి విరమణ చేసిన వారి అనుభవాలు, విశేషమైన జ్ఞాన పరిధి అందరికీ మార్గదర్శకాలు అని భద్రాచలం గిరిజన విద్యా కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభుదయాళ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓగా పనిచేస్తూ బదిలీ అయిన వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్‌లను సభ్యులు సన్మానించారు. ఎస్టిఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శారద ను సత్కరించారు. అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) అంశం గురించి డాక్టర్ ప్రభుదయాళ్ వివరించారు. ఈ సమావేశంలో ఆయా మండల సంఘ బాధ్యులు, సభ్యులు, జిల్లా సంఘ బాధ్యులు వెస్లీ, కోటేశ్వరరావులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 11న కాంగ్రెస్ పార్టీ అత్యవసర సమావేశం

దిల్లీ: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జూన్ 11న అత్యవసర సమావేశం జరగనుంది. దిల్లీలోని ఇందిరా భవన్‌లో ఉదయం 11.30 గంటలకు జరిగే ఈ సమావేశానికి పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జులు, పీసీసీ అధ్యక్షులు తప్పనిసరిగా హాజరుకావాలని అధిష్ఠానం ఆదేశించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సర్క్యులర్ జారీ చేశారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురైన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

సినిమా



**ఈ** అద్భుతమైన స్టూడియో పోర్ట్రెయిట్‌లో నాభా నటేష్ ఎంతో సౌందర్యంగా, దేవకన్యలా కనిపిస్తున్నారు. లేత గులాబీ రంగు ఎంబ్రాయిడరీ లెహంగా, దానికి తగినట్లుగా బంగారు వర్క్, ఆభరణాలు మరియు జడలో తాజా గులాబీ పువ్వులతో ఆమె రూపురేఖలు కట్టిపడేస్తున్నాయి. "సాధారణంగా ఉండటంలోని మాధుర్యం" అనే భావనను ఆమె చిరునవ్వు, సున్నితమైన హావభావాలు ప్రతిబింబిస్తున్నాయి.



# రామ్ చరణ్ 'పెద్ది' వివాదంపై అదా శర్మ కామెంట్స్


'ది కేరళ స్టోరీ'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అదా శర్మ త్వరలోనే 'గవర్నర్' అనే పవర్‌ఫుల్ చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో, చిన్మయ్ మాండ్లేకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ పొలిటికల్ థ్రిల్లర్, 1990ల నాటి భారత ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో తెరకెక్కింది. ఆర్బీఐ గవర్నర్ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి ఎలా రక్షించారనే యథార్థ సంఘటనల ఆధారంగా విపుల్ షా నిర్మించిన ఈ చిత్రం జూన్ 12న విడుదల కానుంది. ఈ చిత్రం ప్రమోషన్లలో భాగంగా అదా శర్మ.. రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో జాన్వీ కపూర్ పాత్రపై జరుగుతున్న ట్రోలింగ్‌పై ఆసక్తికరంగా స్పందించారు. 'పెద్ది' సినిమాలో మహిళలను అభ్యంతరకరంగా చూపించారనే విమర్శలతో దర్శకుడు బుచ్చిబాబు సనా ఇప్పటికే క్షమాపణలు చెప్పి ఆ సీన్లను తొలగించిన సంగతి తెలిసిందే. దీనిపై అదా మాట్లాడుతూ.. తాను ఆ సినిమాలో నటించలేదని, ఇంకా చూడలేదని చెబుతూనే, ఇండస్ట్రీ బ్యాక్‌గ్రౌండ్ లేని తన ప్రయాణం వేరని, కాబట్టి ఆ వివాదంపై మాట్లాడటం సరైంది కాదని చాకచక్యంగా తప్పించుకున్నారు. అయితే, నటీనటులు, దర్శకులు, రచయితలు ప్రాజెక్ట్‌లను ఎంచుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, మన చిన్న తప్పుడు నిర్ణయం సమాజంపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. మహిళలకు భిన్నమైన కోణాలు ఉన్న స్క్రిప్టులనే తాను ఇష్టపడతానని ఆమె స్పష్టం చేశారు.

# బాలకృష్ణతో... ఆ ఇద్దరు దర్శకుల సినిమాలు



అగ్ర నటుడు బాలకృష్ణ తదుపరి చిత్రాలపై కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆయన కోసం దర్శకులు వివేక్ ఆత్రేయ, విజయ్ కనకమేడల కథలు సిద్ధం చేస్తున్నారని, త్వరలోనే ఆ ప్రాజెక్టులు పట్టాలెక్కే అవకాశాలున్నాయని సినీ వర్గాల్లో వినిపించింది. అయితే, ఇప్పుడు ఆ డైరెక్టర్లే బాలకృష్ణతో కలిసి దిగిన ఫొటోలను పంచుకోవడంతో (వేర్వేరుగా) అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. నేడు (జూన్ 10) బాలయ్య పుట్టినరోజు సందర్భంగా.. ఈ ఇద్దరూ ఆయన్ను కలిసి విష్ చేశారు. సంబంధిత ఫొటోలను షేర్ చేస్తూ.. బాలయ్యపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ పిక్స్‌తోనే తమ సినిమాలపై ఓ క్లారిటీ ఇచ్చినట్టైంది. మరోవైపు, ప్రస్తుతం బాలకృష్ణతో సినిమా చేస్తున్న మరో దర్శకుడు గోపీచంద్ మలినేని, నిర్మాతలు సతీశ్ కిలారు, రవిశంకర్ యలమంచిలి తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ గోపీచంద్ కాంబోలో తెరకెక్కుతున్న 'ఎన్బీకే 111' (వర్కింగ్ టైటిల్)పై అంచనాలు నెలకొన్నాయి. 'బ్రోచేవారెవరురా', 'సరిపోదా శనివారం' తదితర చిత్రాలతో మెప్పించిన డైరెక్టర్ వివేక్ ఆత్రేయ. 'నాంది', 'భైరవం'లాంటి సినిమాలు రూపొందించిన దర్శకుడు విజయ్ కనకమేడల.





# పెద్ది సక్సెస్ అల్లు అర్జున్ పోస్ట్, చరణ్ రిప్లై

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో వచ్చిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. జూన్ 4న విడుదలైన ఈ క్లాసిక్ విలేజ్ డ్రామా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా 'పెద్ది'




చిత్ర బృందానికి, ముఖ్యంగా తను రామ్ చరణ్‌కు అభినందనలు తెలుపుతూ ఒక ప్రత్యేకమైన పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అయింది. తాజాగా అల్లు అర్జున్ అభినందనలపై రామ్ చరణ్ స్పందించారు. అల్లు అర్జున్ పెట్టిన పోస్ట్‌ను రీషేర్ చేస్తూ.. "నీ విషెస్ నాకు, అలాగే మా మొత్తం 'పెద్ది' టీమ్‌కు ఎంతో ప్రత్యేకం బన్నీ. థాంక్యూ సో మచ్" అంటూ చరణ్ తన ప్రేమాభిమానాలను చాటుకున్నారు. అంతేకాదు, ప్రస్తుతం అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'రాకా' కోసం తాను కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్టార్ హీరోలు ఇద్దరూ ఒకరి సినిమాలను మరొకరు ప్రమోట్ చేసుకుంటూ, ఇలా ఒకరికొకరు సపోర్ట్‌గా నిలవడం ఇండస్ట్రీలో ఒక గొప్ప హెల్తీ వాతావరణానికి నిదర్శనమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హీరోల మధ్య ఉన్న ఈ బాండింగ్ చూసి అటు మెగా, ఇటు అల్లు అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# జాన్వీ కపూర్ హారర్ మూవీ 'తుంబాడ్' దర్శకుడితో కొత్త చిత్రం!

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో దూసుకుపోతున్నారు. తాజాగా ఆమె మరో ఆసక్తికర చిత్రానికి అంగీకరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కల్ట్ క్లాసిక్ హారర్ ఫిల్మ్ 'తుంబాడ్' ఫేమ్ దర్శకుడు రాహి అనిల్ బర్వే దర్శకత్వంలో ఓ భారీ క్రీచర్ హారర్ చిత్రంలో నటించేందుకు జాన్వీ చర్చలు జరుపుతున్నట్టు బాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు ప్రస్తుతం చివరి దశలో ఉన్నాయని సమాచారం. అంతా సవ్యంగా జరిగితే ఈ ఏడాది చివర్లోనే సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ప్రముఖ నిర్మాణ సంస్థ జియో స్టూడియోస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. 'తుంబాడ్' తర్వాత రాహి అనిల్ బర్వే హారర్ జోనర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన దర్శకత్వంలో సినిమా అనగానే ప్రేక్షకుల్లోను, పరిశ్రమలోను ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి సంబంధించిన కథ, ఇతర నటీనటుల వివరాలను మేకర్స్ చాలా గోప్యంగా ఉంచుతున్నారు. అయితే, జాన్వీతో చర్చలు ఫలించి, ఆమె ఈ ప్రాజెక్టులో భాగమైతే తన కెరీర్‌లో ఇది మరో ముఖ్యమైన సినిమా అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాహి అనిల్ బర్వే పలు హారర్ ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, వాటిలో ఇది ఒకటని తెలుస్తోంది. ఈ వార్తలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.




# ప్రముఖ దర్శకుడు భారతీరాజా కన్నుమూత




చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ తమిళ దర్శకుడు భారతీరాజా (84) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం చెన్నైలో కన్నుమూశారు. ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నారు. 1941 జులై 17న జన్మించిన భారతీరాజా 1977లో వచ్చిన తమిళ మూవీ '16 వయథినిలే' (తెలుగులో పదహారేళ్ల వయసు) తో దర్శకుడిగా మారారు. 'కొత్త జీవితాలు' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. తెలుగులోనూ పలు క్లాసిక్ సినిమాలను తెరకెక్కించి లెజెండరీ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన సీతాకోకచిలుక, ఆరాధన, జమదగ్ని సినిమాలు ఇండస్ట్రీలో బ్లాక్ బస్టర్‌లుగా నిలిచాయి. ఆరు జాతీయ అవార్డులు, నాలుగు ఫిల్మ్‌ఫేర్ పురస్కారాలు అందుకున్నారు. 'సీతాకోకచిలుక'కు నేషనల్ అవార్డుతో పాటు, ఉత్తమ దర్శకుడిగా నంది పురస్కారాన్ని అందుకున్నారు. 'మంగమ్మగారి మనవడు'కు కథను, 'పల్నాటి పౌరుషం' చిత్రానికి స్క్రీన్‌ప్లేను అందించారు. ఇటీవల మోహన్‌లాల్ నటించిన 'తుడురమ్' సినిమాలో భారతీరాజా చివరిసారిగా సిల్వర్ స్క్రీన్‌పై కనిపించారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2004లో పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది.

**కుంగదీసిన కుమారుడి మరణం**



గతేడాదిలో ఆయన తనయుడు, నటుడు మనోజ్ భారతీరాజా (48) గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఆయన కుంగిపోయారు. ఈ విషాదం తర్వాత చాలామంది ప్రముఖులు ఆయనను కలిసి పరామర్శించారు. ఇటీవల నటి రాధిక కూడా ఆయన్ని కలవగా.. ఆమె నటించిన 'తాయ్‌కిళవి'కి నేషనల్ అవార్డు వస్తుందని ప్రోత్సహించారు. 'వస్తే మీ పాదాల దగ్గర పెడతాను' అని ఆమె అన్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.